# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



**Visit TFAS Home Page http://www.tfas.net March – April 2006**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Rama Eleswarapu**
**8 Norton Road**
**East Brunswick NJ 08816-1704**

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

**Return Service Requested**

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

**Granite** **Marble** **Porcelain**
**Slate** **Ceramic** **Onyx**
**Travertine** **Tumbled Stones** **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 23    సంచిక : 2

మార్చి - ఏప్రిల్ 2006



**Board of Trustees**
**2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Viadehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Seethala, Manju Bhargava, Prasad Chodavarapu, Diwakar Peri, Pemmaraju Venugopala Rao.


## మా మాట

తె.క.స. సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు. Too late అంటారా? లేదే, మనకు ఉగాది తె.క.స. ఉగాది పండుగ జరిపి నప్పుడేకదా, అంటే ఏప్రిల్ 22న! 17వ పేజీ చూడండి వివరాలకు. తప్పకుండా వస్తారుగా!

22 సంవత్సరాల నుంచి సారస్వత, సాంస్కృతిక కార్యక్రమాలే ముఖ్యం అనుకుంటూ, 'politics' కి దూరంగా ఉండి తెలుగు కళా సమితిని ఉన్నత స్థితికి తెచ్చిన కార్యవర్గం, volunteers ఎందరో ఉన్నారు. ఇప్పటిదాకా తె.క.స.ను నడిపిన అధ్యక్షులు: జొన్నాడ రామకృష్ణ, చలికొండ రామకృష్ణ, భావరాజు మూర్తి, సత్యం శ్రీకొండ, జనని కృష్ణ, సత్యవేణి రావు, శీతాల రామకృష్ణ. గత రెండు సంవత్సరాలు విజయవంతంగా ఎన్నోకార్య క్రమాలు పూర్తి చేసిన కార్య వర్గానికి ధన్యవాదాలు. 2006-2007 term ప్రారంభిచ బోతున్న క్రొత్త కార్య వర్గానికి (పేర్లు 5వ పేజిలో) congratulations and best wishes! క్రొత్త కార్యవర్గం తె.క.స. traditions అనుసరిస్తూ, క్రొత్త, క్రొత్త కార్యక్రమాలను ప్రవేశ పెట్టి మన సమితిని ఇంకా అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను.

ఈ 22 సంవత్సరాల నుంచి తెలుగు కళా సమితి పత్రికగా నడుస్తూన్న తెలుగు జ్యోతికి ప్రవాసాంధ్రుల రచనలే వెలుగు. ఇది మీపత్రిక. మీ రచనలను పంపి తెలుగు జ్యోతిని మరింత వెలిగించండి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| ఉగాది - వైదేహి శశిధర్ | 4 |
| From the President/TFAS Accounts -- | 5 |
| వ్యయ - వేమూరి వేంకట రామనాథం | 9 |
| తెరపి, కొలను - తమ్మినేని | 9 |
| కాలమ్మే ఘనీభవించిన - నారాయణ స్వామి | 11 |
| అబ్బాయి పెళ్ళి - రాధిక నోరి | 12 |
| అమెరికాలో అద్దె కొంప - గవరసాన | 20 |
| గీతాభవనం - కొమరవోలు సరోజ | 24 |
| ఉగాది - రాధికా శాస్త్రి | 29 |
| TFAS Membership Form - | 29 |
| ఈ-మెయిలో పాఖ్యానం - వంగూరి | 30 |
| మెఋపులు: -- వేమూరి వేంకట రామనాథం | 35 |


**ముఖచిత్రం:**
**మాధవి కాశీనాధుని**

ఈపత్రికలో తమ ప్రకటన (ad) పేజీలో సగం తెలుగు జ్యోతి రచనలకు వినియోగించడానికి అనుమతించినందుకు రామలక్ష్మి యఱ్ఱమిల్లి, రవి చన్నాపగడలకు మా ధన్యవాదాలు.

-- భావరాజు మూర్తి.


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS






చిత్రం: తురగా చలం

**ఉగాది**

ఒక్కోసారి  ఉన్నట్లుండి, కాలపు పరదాల వెనుక పేర్చిన
జ్ఞాపకాల దొంతరలలోంచి  నేను పోగొట్టుకున్న  బాల్యం
శమంతకమణిలా తళుక్కుమని  మెరుస్తుంది.
బళ్ళో పలకా పుస్తకాలు పారేసుకుని, చెదిరిన జుట్టు కనురెప్పలపై
సిల్కు  తెరల్లా కదులుతుంటే, అమాయకంగా ఇంటికి తిరిగి వచ్చే
ఆల్చిప్పల కళ్ళ చిన్ని పాపలా నేను నా బాల్యాన్ని పారేసుకొనక మునుపు,
ప్రతి ఉగాదికీ  ఉదయాన్నే నిద్రముసుగును లాగిపారేసి తలంటటం  కోసం
కుంకుడురసంతో వెంటపడే అమ్మ చేతుల లోంచి తప్పించుకుని
వీధులలో పరుగులెట్టే అన్నయ్యతోకలిసి,
చిన్ని చిన్ని నక్షత్రాల్లా లేతరెమ్మలమధ్య  కుదురు గా కూర్చున్న వేపపూత కోసం,
అదో రకమైన వగరు వాసనతో ఘుమఘుమ లాడుతూ, పచ్చని ఆకుల మధ్యలోంచి
పెండ్యులంలా ఊగే మామిడి పిందెల కోసం సైకిలెక్కి తోటల వెంట తిరగటం,
కలల మామిడాకులని ఇంటి ముంగిట  తోరణాలుగా కట్టటం కోసం
చిన్ని చెల్లాయి తో పోటీ పడటం,
అల్లిబిల్లిగా పాదాలకు అడ్డం పడే పట్టుపరికిణీతో పడుతూ లేస్తూ
వరండాలో పేపరు చదివే నాన్న వళ్ళో ఒదిగిన పావురమై  గారాలు పోవటం గుర్తుకి వచ్చి,
ఇన్నేళ్ళుగా  మర్చిపోయిన చిరునవ్వు పెదవులపై పల్చని వెలుగులా పరచుకుంటుంది .
అప్పట్లో,
పూచిన ఇంద్ర ధనుస్సులని, బాటపై కురిసిన పున్నాగపూలని,
ఏటిమీదుగా ఏటవాలుగావంపు తిరిగిన చెట్ల కొమ్మలలోంచి చులాగ్గా
నీళ్ళలోకి దూకే పల్లె పిల్లలను,
గోధూళి వేళ కందిన చెంపలతో మెరిసే సంధ్యాకాశాన్ని,
ముదురు నీలం రంగు నీటి కెరటాల మీద అరటి దొన్నెలలో
అమ్మ వెలిగించిన కార్తీక దీపాల్లా, చిక్కని చీకటిలో తళుక్కుమని నవ్వే నక్షత్ర కన్యల్ని,
రెక్క విచ్చుకునే మొగలి గొంతులోకి నిశ్శబ్దంగా  జారే వెన్నెల బిందువుల్ని,
ఆశ్చర్యంగా రిజిస్టర్ చేసుకుంటో, దారిలో వాలే పిట్టల పాటల్ని, రాలిన పూలు చెప్పే కథల్ని,
దండలుగా గుచ్చి గళం చుట్టూ ఉత్సాహం గా ధరించి,
బాల్యపు రహదారుల వెంట  నడవటం గుర్తుకు వచ్చినప్పుడల్లా,
మామిడి పిందెల్ని, చెరుకు ముక్కల్ని, వేపపూతతో కలిపి అమ్మ చేసిన
ఉగాది పచ్చడి  రుచిలాగా, అదోరకమైన మాధుర్యం లాంటి
విషాదం లాంటి  భావన హృదయాన్ని వరిస్తుంది.
అందుకే ప్రతి ఉగాదికీ నాకు నేను పోగొట్టుకున్న బాల్యం
చెమ్మగిల్లిన కనుల ముందు నవ్వుతూ నిలుస్తుంది.

-- వైదేహీ శశిధర్

ఈ గేయం Telugu Times లో ముందు ప్రచురణ అయింది.

## FROM THE PRESIDENT ......

Dear Friends,

I wish you and your family A Happy and Prosperous Ugadi. May God Bless you all with Health, Wealth and Prosperity.

It was a great honor to serve as the President of the Coveted Telugu Fine Arts Society. I thank my executive committee and all the TFAS members for their support and making it a pleasant experience over the last two years. I am greatly indebted in particular to Munirathnam Chaguturu and Manju Bhargava for their enthusiasm, taking up more responsibilities and being proactive and showing great support to all of our endeavors. Subbarao Pingali's services to TFAS in the last 4 years are well appreciated. We brought TFAS to a higher level with the participation from the members and other Telugus from all the regions of New Jersey. By having innovative programs and enthusiastic response from the Telugu community, we achieved tremendous success in all of the functions that we conducted. TFAS is financially sound more than ever because of the diligence with which we brought in the funds, and the care we provided in safeguarding the tangible and intangible assets of TFAS.

We have extended our collaborations to other organizations like Telugu Literary and Cultural Association, New York and Carnatic Music Association of North America, Telugu Cultural Center, and Hindu Temple and Cultural Society of USA. We started on a positive note with melody queen Smt. P. Susheela's concert. I am also happy to report that our maiden attempt in conducting Tennis tournament for kids and adults last year was a great success with enthusiastic participation of players of all ages from our community. In 2005, TFAS stepped up and organized TriMurthy Day celebrations for the first time in recent years. This year, these Sangeetha Murthythraya celebrations exceeded all the previous years in participation by large number of area teachers and students with outstanding performances and record attendance. It was indeed a spectacular Carnatic music bonanza and the Carnatic music lovers are calling on TFAS to expand the TriMurthy day to a full weekend program.

We are fortunate to have TFAS tax returns in order which were left in a mess from years 1999 to 2001. Thanks to Neppali Prasada Rao, Satyaveni Rao, and Radha Kasinadhuni for their help. Our team is going to leave TFAS financially sound by adding more than $30,000 to TFAS account and enrolment of 60 new life members. We helped to raise over $5000 towards Tsunami Relief, and over $16,000 to aid Hariprasad Gollapudi's family. I thank all the members who generously contributed to these fund raising efforts. I also thank Pepsi Cola and Bristol-Myers Squibb corporate donations to TFAS. I also thank Avinash Anand of New York Life for his generous support of TFAS and sponsoring prizes.

We could not have pulled through without the moral and physical support of family and friends, and my sincere thanks to Ratna Seethala, Sujatha Chaguturu, Rama Manne, Indira Yelamanchi, Lakshmi Vanguri, Mohan and Prashant Bhargava,Yesu Das Tadepalli and Ashok Pilly for their commitment to TFAS. I thank Murty Bhavaraju and his team for running the Telugu Jyothi very smoothly and very transparently with our team. I wish much success to the new TFAS Board of Trustees, and I request you to join hands with me in extending our full cooperation to see that the new committee succeeds. The baton will change to the new committee at Ugadi program on Saturday April 22, 2006 (1-11 PM) at Matwan High School, Atlantic Avenue, Aberdeen, NJ 07747. Please help us celebrate Ugadi in a grand scale.

- Ramakrishna Seethala

**TFAS Election Process**

The Nominating Committee, V. Rajarao Bandaru (Chair), Ramakrishna Chalikonda, and Dama Venkaiah reported the results of the elections for 2006-2007 term:

**President: Ramakrishna Eleswarapu**
**Vice President: Sunita Kanumuri**
**Secretary: Manju Bhargava**
**Treasurer: Rohinikumar Vemula**
**Annual Events: Sudhakar Rayapudi**
**Community Affairs: Patanjali Kadiyala**
**Membership Services: V. Kumar Utukuri**
**IT Services: Ananta Sudhaker Uppala**
**Youth Services: Premanand Nandiwada**

Congratulations to the new Trustees!

**Accounts – Munirathnam Chaguturu**

**TriMurthi Day - March 18, 2006**

**HTCS Auditorium, Bridgewater, NJ**

| Description | |
|---|---|
| Number of Teachers Participated | 34 |
| Number of Participants (students + Adults) | 251 |
| Number of Registration passes Issued | 952 |
| **Income: Donations received** | **$3220.00** |
| Expenses | |
| Poster Prizes (+MC) | $140.00 |
| Display Poster + Certificates-related | $198.52 |
| Samosas + Potato Curry | $450.00 |
| Paper and Plastic Supplies<br>Miscellaneous Food items | $570.09 |
| **Total Expenses** | **$1358.61** |
| **Net Income (Donations received-expenses)** | **$1861.39** |
| Co-sponsor share of net income between TFAS, HTCS, TCC and CMANA (1861.39/4) | $465.35 |
| *The organizers express their sincere gratitude to the teachers, participants, annadathas, and the many volunteers for making the function a grand success | |

**Deepavali Program – November 19, 2005**

**Thomas Grover Middle School, West Windsor, NJ**

| Description | Amount |
|---|---|
| Number of Tickets Issued<br>(Sold + Complimentary) | 578 |
| New Members (6 Life + 1 Annual) | $1085.00 |
| | |
| Income | |
| Collections at the Door | $6629.00 |
| Vendor (6) Fees | $651.00 |
| **Total income** | **$7280.00** |
| | |
| Expenses | |
| Auditorium Charges+tips | $2805.00 |
| Food (Dakshin Express) | $1500.00 |
| Food (Pizza, Laddu, Chapati) | $335.00 |
| Audio Rental and Support | $200.00 |
| Insurance | $142.00 |
| **Total Expenses** | **$4982.00** |
| **Net Income (Total Income-Total Expenses)** | **$2298.00** |

**TriMurthi Day Program 2006: Excerpts of Comments Received by Minirathnam Chaguturu**

Prakash Rao: You have done a truly wonderful job. My congratulations to you. You have been a strict disciplinarian when it comes to getting people to do things on time, but generous in allowing lapses. The numbers of email message I have in my inbox are a monument to the tremendous effort you have taken.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

Srikanth Challa: It was infact very nice to get to know you and to work with you in this years' Tri-Murthy Day celebrations. The accuracy with which you co-ordinated, organized the program has shown lot of commitment and the dedication you have.

Ganesh Ramalingam: Wanted to congratulate and thank you for the great job you did in putting together a very good show yesterday. I was impressed with the organization that was put together under your leadership. Your perseverance and patience (lot of it I guess!!!) paid off.

PP Kanthan: Congratulations to you on the success of the TriMurti Day function yesterday, which would not have been possible but for your dedicated efforts, even against odds. May God bless you with many more such events that bring cheer and happiness to many, young and old.

Sumati Sarangapani: First and foremost, let me congratulate you for putting together a wonderful event!

Srilakshmi Srinivasan: first I want to congratulate u on the success of the TriMurti Day. Very neatly organized.

Vaidyanathan Ramaswami: Thank you and your team for asking me to felicitate Smt. Jayashree Kottapalli and party; it was very kind of you to do that.

We found the program to be very well organized especially given the large number of people, and the food arrangements were done very nicely in a way to avoid unnecessary crowding and confusion. A job well done! Please convey our congratulations and our thanks to all your fellow organizers.

Sujatha Vemparala: It is sad to hear that you are stepping down as a trustee.

Vasanthi Subramanian: Thank you very much for giving us the opportunity to present our students. ... Hats off to you once again & your team for doing this so our youngsters can feel comfortable of being part of this heritage in a country where it is not easy to carry out our heritage.

Vijaya Mani: Thank you very much for the opportunity to perform in front of musically enlightened audience. It was a very big exposure for our kids.

Rama Eleswarapu: Job well done. Schedule is not totally in your control. It definitely is not your shortcoming. Without your stewardship I do not know how much longer the delay would have been.

Ramaprasad: You will be missed, I am sure. But heartfelt thanks from all the music lovers. A great job! Your tenure will long be remembered.

Pingali Subba rao: congratulations on a job well done.

Palghat Rajaram: My hearty congratulations to you and your team for making the TriMurti Celebrations a grand success.

Rangadham: It was nice meeting you at the function recently. It was greatly organized!

Murali Ramaswamy: You have indeed done a great job organizing this. To pull of all this complex logistics in your spare time is no joke...you have everyone's appreciation, and certainly mine.

Jayasree Kottapalli: I am indebted to you for the opportunity provided and hope you would continue to be a guiding light for such events in future too.

Ravi Srinivasan: I agree with the comments from everyone - great job to you for organizing this large function.

Saraswathi Chandrashekar: It was a wonderful job carried out in a totally professional and well organized manner. We really appreciate your effort. Keep going.

Ranjini Swamy: You have done a fantastic job and you should be proud of it.

Kalyani Ramani: It was with sadness that I noted the news of your stepping down from the TFAS Organizing Committee. On behalf of our Music school, my mother and myself, I would like to thank you for your sincere and dedicated efforts in organizing the Timothy Day celebrations.

Savita Sreeram: I must thank you for the opportunity given to perform at the Timothy Day. It was a very well organized function.

Lakshmi Vanguri: In your previous mail you said you are stepping down from the TFAS Committee. Why? There is no one who works as hard as you... If you are not going to be there next year, I do not know how it will run. You do not have to thank us. It is a group effort. We are all very happy that you organized it so well. And also know how much hard work was involved in this. It is very nice working with you. No problems.

Geetha Chitti: Congratulations. It was a wonderful program.

(Congratulations to Munirathnam Chaguturu and his team for as job well done! -- Telugu Jyothi Edtorial Committee.)


# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491

Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# Aravind Doshi, M.D.
(Gujarati & Hindi)

# Aparna Chandrasekaran, M.D.
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

## Office Hours:
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

# వ్య య

— వేమూరి వేంకట రామనాథం

క. వ్యయ యనునది వత్సర సం
చయమున నొక పేరే కాదు; సార్థకనామ
మ్మైనటు తలంచెదను, అ
న్నియు వత్సర రాశి "వమ్మే" నిజముగ తుదిలో.

క. ఎంతగ సిరి ప్రభవిల్లిన,
"ఇంతటి" విభవమ్ము దక్కనేయని తోచన్,
ఇంతగ దళము దళముగా
నంతయు, నీ పేరె యాన, అంతమగు గదా.

క. ఎంతయొ క్రొత్తగ దోచెడు
వింతలతో, భౌతికముగ భిన్నము కాకే,
సంతోషోహలు వివిధ మ
నంతముగా కల్గజేయు నవవేళాశ్రీ.

క. ఎప్పటికప్పుడు ఒప్పుల
కుప్పగ నర్తించి వచ్చు కోమలిగణ మం
దిప్పట్టున "జయ" పేరిట
కుప్పిటి గంతులను బ్రోవు కూరిమి భేరీ.

క. తీరని కోర్కెలె నిక్కము
పేరుగ నిన్నెంచియుండి, పెట్టినిబడి నీ
చీరె పసందగు కొంగుల
బారుల పరువుదుము క్రొత్తవగు కోర్కెలతో.

## తెరపి

కొట్టుకువచ్చే పూలు
చెట్టుకు నీడ లేదు
తెరపి పడ్డాక
చురచురమనే సూర్యుని
సైతం
ప్రతిఫలిస్తాయి
పారే జలాలు..

## కొలను

అణకువగా కొలను
మిణుకుమనే తారను
కదలనివ్వక
పదిల పరుస్తుంది
జలతారు మేఘమో
జలదరింపు కెరటమో
కలవర పరిచినా
నిలకడగా మెరుస్తుంది

— తమ్మినేని యదుకులభూషణ్

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

This page is sponsored by Livingston Pediatrics

## కాలమై ఘనీభవించిన...

కాలమై ఘనీభవించిన
కనుపాపల చీకటి వెలుగుల్లో
ఇగిరి పోయిన దుఃఖ వీచిక

స్థలమై ప్రవహించిన
మౌన సంభాషణల
ముఖ ఫలకమ్మీద
శిలాజమైన నిట్టూర్పు సెగ

మంచుతో కప్పబడిన
శిథిల పత్రాల క్రీనీడల్లో
పలకరించే
చిరపరిచిత ముఖాలు

ముసలితనం ముసిరిన
చెట్ల గాజు కొమ్మలపైన
పుటుక్కున విరిగే
ఆ శల కిరణాలు

వెలుతురు సోకని
మంచు గుహల్లో
సమాధి అయిన
ఇంద్రధనుస్సు కలలు

కాలిపోయిన ఆకాశం
చితిలో మిగిలిన నక్షత్రాల
అవశేషాలు గతించిన దోషాలు

చావూ బ్రతుకుల
చిట్ట చివరి అంచుల మీద
మెరిసే పొడుగాటి శత్రువు నీడల్లో
పొగచూరిన దివిటీలు

చలన రాహిత్యం లోకి
వడి వడిగా పరిగెత్తే
సాముహిక ఊరేగింపు దృశ్యాలు

ఎన్నడూ ఆరంభం కాని
ప్రయాణపు గ్యాపకాల పేటికల్లో
రెప రెప లాడే నెమలి కన్ను గమ్యం.

--నారాయణస్వామి

Livingston Pediatrics
*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

# అబ్బాయిపెళ్ళి

(2000 ఆటా 'సాహిత్యలహరి' నుంచి)

-- రాధిక నోరి

గాయత్రి ఈ మధ్యదిగులుగా ఉంటోంది. ఎవరైనా తెలిసినవాళ్ళు "కంగ్రాట్యులేషన్సు గాయత్రిగారూ! మీ అబ్బాయి చదువు పూర్తి చేసుకుని రెసిడెన్సీలో చేరాడట కదా! మరి కోడలి కొరకు వెదకటం ప్రారంభించారా లేదా?" అని పలకరిస్తే ఆమె దిగులు ఇంకొంచెం ఎక్కువవుతోంది. "ఏం కోడలో, ఏమో! మనకి నచ్చినవాళ్ళు దొరకాలి కదా!" అంటోంది నిరాశగా. గాయత్రి ఇంత నిరుత్సాహపడటానికి కారణం లేకపోలేదు. కొడుకు మెడిసిన్ ఫైనల్ ఇయర్‌లో వున్నప&పటి నుండీ ఆమె కోడలి కొరకు వెదకటం ప్రారంభించింది. కానీ ఆమెకు అన్ని విధాలా తృప్తికరమైన అమ్మాయి ఇంతవరకు కనిపించలేదు. "ప్రతీవాళ్ళూ మంచి అల్లుళ్ళు దొరకటం, ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయటం కష్టం అంటారు. కానీ మనకి మగపిల్లాడి పెళ్ళికే ఇంత కష్టంగా వుంది. అన్నివిధాలా మనకి నచ్చిన ఆడపిల్లలే దొరకటం లేదు" అని గాయత్రి ఎప్పుడన్నా అనుకుంటే "నీ గొంతెమ్మ కోరికలు తీర్చే అమ్మాయిలు దొరకటం ఈ రోజుల్లో సాధ్యమా?" అని ఆనందరావు గాయత్రినే తప్పుపడుతూ వుంటాడు. "అందంలో మరీ రంభ కాకపోయినా ఏదో చూడటానికి బాగుండాలని, మంచి కుటుంబంలోంచి వచ్చిన గుణవంతురాలై వుండాలని కోరుకోవటం గొంతెమ్మ కోర్కెలా?" అని గాయత్రి అమాయకంగా అడిగితే "కేవలం ఇవే నీ requirements అయితే అసలు సమస్యలే వుండేవి కావు. కానీ నువ్వు వాటితోనే సరిపెట్టుకోవు కదా! అమ్మాయి ఇండియాలో వుంటే వేరే కండిషన్స్, అమెరికాలో వుంటే ఇంకేవో స్పెషల్ కండిషన్స్ ఇలా నీ కోర్కెలకు అంతులేదు కదా!" అని ఆనందరావు గాయత్రినే ఎగతాళి చేస్తూ వుంటాడు. "మీరు మరీ అన్యాయంగా మాట్లాడుతున్నారు. నేను ఏమంత కోరరాని కోర్కెలు కోరుతున్నాను?!" అని గాయత్రి ఎంతో చిన్నబుచ్చుకుని అడిగితే ఇంక అప్పుడు ఆనందరావు విపులంగా వివరిస్తాడు, "ఇండియాలో వున్న అమ్మాయి అయితే మరీ పాత చింతకాయ పచ్చడిలాగా కాకుండా, అలా అని మరీ విచ్చలవిడిగా కూడా కాకుండా పాతకొత్తల మేలు కలయిక లాగా వుండాలని నీ కోరిక. సంగీతం, నాట్యం, రచనా వ్యాసంగం, చిత్ర లేఖనం లాంటి కళలేవన్నా వచ్చివుంటే ఇంకా అదనంగా బాగుంటుందని నీ ఆశ. వీటన్నిటితో పాటు TOEFL, GRE లాంటి పరీక్షలు పాసయి వుండాలని, ఇంగ్లీషులో తడుముకోకుండా, తప్పులు లేకుండా ధారాళంగా మాట్లాడగలిగి వుండాలని నీ కొడుకుపెట్టే ఆంక్షలు. పోనీ అమ్మాయి అమెరికాలో ఇక్కడే పుట్టి పెరిగిందంటే అప్పుడు నువ్వుపెట్టే కండిషన్స్ ఇంకో విధంగా వుంటాయి. ఆ అమ్మాయికి మతం, దేవుడు పూజలు లాంటి వాటి మీద నమ్మకం వుండాలని,




Raja Kanukollu
Broker Associate

Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

Put experience to your advantage..... Call Raja!

Fluent in Hindi, Telugu and Tamil!!

Call Raja for a FREE Market Analysis....just 20 minutes of your time!

Century 21 Real Estate for Your World

Meet Rajagopal Kanukollu.........

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

తెలుగు అర్థం చేసుకోగలగటమే కాకుండా మాట్లాడటం కూడా వచ్చి వుండాలని, పెద్దవారంటే భయభక్తులు, శ్రద్ధా వినయాలు వుండాలని - ఇలా నువ్వు చెప్పే లిస్టుకి ఇంక అంతే లేదు. నీ కొడుకేమో ముందు మాట్లాడాలంటాడు. ఆ తర్వాత ఐడియాస్, కెమిస్ట్రీ లాంటి వేమిటో కలవాలంటాడు. సరే, వీటన్నిటికీ తోడు కులగోత్రాలు, సంప్రదాయకమైన కటుంబ గౌరవాలు, జాతకాలు వగైరా వగైరాలంటూ మా నాన్న పెట్టే షరతులు వుండనే వున్నాయి. ఇలా ఈ గొంతెమ్మ కోర్కెలన్నీ తీరేసరికి ఆ పుణ్యకాలం కాస్తా గడిచిపోయి, వృద్ధాప్యం మీదపడి, మనిద్దరిలోనూ ఇప్పుడు మిగిలివున్న ఈ కాస్త ఓపిక కూడా వుండదేమోనని నాకు భయంగా వుంది" అంటూ విశదీకరించాడు ఆనందరావు. అవాళ ఇంక గాయత్రి మౌనంగా వుండలేకపోయింది.

"మీ అతిశయోక్తులు ఇంక చాలించి నేను చెప్పే మాట కాస్త వింటారా? Objective గా ఆలోచించండి. ఇండియాలో అయితే ఛాయిస్ ఎక్కువ వుంటుంది. ఈ దేశంలో మనబ్బాయికి suit అయ్యే వయస్సులో వున్న అమ్మాయిలు మనకి ఎక్కువమంది తెలియరు. వారి పుట్టుపూర్వోత్తరాలు, గుణగణాలు అసలే తెలియవు. అలా అని పోనీ ఇండియాలో అమ్మాయిని చేద్దామా అంటే పూర్తిగా వేరు వేరే దేశకాల వాతావరణాల్లో పెరిగినవారికి పెళ్ళి అంటే ముందు ముందు భవిష్యత్తులో వారిద్దరి మధ్య పొంతన ఎలా వుంటుందో అని భయంగా కూడా వుంది. అలా అని పోనీ ఇక్కడ పుట్టి పెరిగిన అమ్మాయిని చూద్దామా అంటే ముందు నుండే ఇంకోరకమైన భయం మనసుని జడిపిస్తోంది. పెళ్ళయిన మరునటి రోజునుండే నా మొగుడు, నా లైఫ్, నా ఇష్టం, మీ ప్రమేయమేమీ లేదు. మీ హద్దుల్లో మీరుండి ఏ విషయంలోనూ కల్పించుకోకండి అంటుందేమో! నాకసలే ఒక్కడే కొడుకు. వాడిని చూడనిదే నేను ఒక్క రోజు కూడా వుండలేను" అని అంటూంటే గాయత్రి కళ్ళు చెమ్మగిల్లాయి. ఏదో తెలియని భయంతో, బాధతో గొంతు కంపించింది. ఆనందరావు పకపకా నవ్వాడు. "గాయత్రీ! నీ అంత sentimental fool ని నేనెక్కడా చూడలేదు. లేనిపోనివన్నీ అనవసరంగా వూహించుకుని భయపడతావెందుకు? చెట్టంత ఎదిగిన కొడుక్కి పెళ్ళి చేసి కోడలు ఇంటికి వచ్చిన తర్వాత మన హద్దుల్లో మనం వుండి వారిద్దరి జీవితాన్ని వారికి వదిలి వేయటమే మర్యాద. అలా దూరంగా వుండి మన మర్యాదను మనం నిలబెట్టుకుంటే ఇండియా అమ్మాయి అయినా, అమెరికా అమ్మాయి అయినా, ఎవరైనా సరే, ఎవరికీ తగువులు రావు. ముందు నువ్వు ఏమాత్రం ఆధారంలేని నీ ఆలోచనలను నీ అర్థం పర్థం లేని భయాలవైపు నుండి ఇప్పుడు నేను చెప్పిన దారివైపు మళ్ళించు" అన్నాడు ఆనందరావు గాయత్రి పక్కన కూర్చుంటూ.

"నాకామాత్రం తెలీదనుకున్నారా? ప్రతి విషయంలోనూ కల్పించుకుంటూ కోడలిని కష్టాలు పెట్టే అత్తగారి లాగా కనిపిస్తున్నానా నేను మీకు?" అంటూ ప్రశ్నించింది గాయత్రి చిన్నబుచ్చుకుంటూ. భర్త తన గురించి ఇంత తేలిక అంచనా వేసాడంటే బాధగా వుంది ఆమెకు. "నువ్వలా వుంటావని కాదు. అమ్మాయి ఎక్కడ వుంటే ఏముంది? మన ప్రసాదుకి నచ్చితే చాలు. మిగిలిన విషయాల గురించి నువ్వు ఎక్కువగా ఆలోచించకు" అన్నాడు ఆనందరావు.

"ఆలోచించకుండా ఎలాగండీ? ఇది మన కుటుంబం మొత్తానికి సంబంధించిన విషయం. ప్రసాదు ఒక్కడికీ మాత్రమే సంబందించిన విషయం కాదు. తరతరాల నుండి వస్తున్న మన వంశ పేరు ప్రతిష్ఠలను నిలబెట్టే అమ్మాయిని కోడలిగా తీసుకురావాలి కానీ..." అని గాయత్రి ఇంకా ఏదో అనబోతూ వుంటే ఆమెను మధ్యలోనే ఆపేసాడు ఆనందరావు, "అదిగో, అలా అధికంగా ఆలోచించవద్దనే ఇంతగా చెప్తున్నాను. పూర్వ పరిచయం వుండి నీకెంత బాగా తెలిసినా ఒక స్నేహితురాలి లాగానో, ఒక పరిచయస్తురాలిలాగానో తెలియటం వేరు. కోడలి హోదాలో మనింటికి వచ్చి మనకుటుంబంలో ఒక భాగంగా కలిసిపోవటం వేరు. Marriages are made in Heaven అన్నారు. ఎవరెవరి అదృష్టాల బట్టి వారికి అలాంటి జీవిత సహచరులు వస్తారు. మనం ఎంత వాకబు చేసి, ఎంత ఆలోచించి, ఈ అమ్మాయి స్వభావం ఇంత బాగుంది అని ఎంత ఆశపడి చేసినా చివరికి ప్రసాదుకి ఏం రాసిపెట్టి వుంటే అలాగే జరుగుతుంది.నీకు బాగా తెలిసి మంచిది, నచ్చింది అనుకున్న అమ్మాయి నిచ్చి చేస్తే తీరా పెళ్ళయిన తర్వాత ఆ అమ్మాయిలో అనుకోని, నీకు నచ్చని మార్పులు వస్తే అప్పుడు ఏం చేస్తావు. అందుకని మరీ అంత ఎక్కువ expectations పెట్టుకోకు", ముందు చూపుతో అన్నాడు ఆనందరావు. 'ఈ రోజుల్లో పిల్లల్ని నమ్మలేము. నిముషానికో తీరుగా మారుతున్నారు' అనుకున్నాడు మనసులో.

కానీ అతనిలాగా గాయత్రి ఈ విషయాన్ని ఇంత తేలికగా తీసుకోలేకపోతోంది. 'ఆనందరావు చెప్పిన మాటలు నిజమే అయినా, చివరికి రాసిపెట్టిన వారితోనే ప్రతీవారికి పెళ్ళిళ్ళు జరిగినా, అసలు ప్రయత్నాలేవీ చేయకుండా అలా ఎలా వదిలేయగలం? మంచి చెడ్డలేవీ విచారించకుండా కోడలి హోదాలోకి ఏ అమ్మాయినన్నా ఎలా ఆహ్వానించగలం? కులాలు, మతాలు, పూజలు అంటూ ఈ రోజుల్లో కూడా అంత పట్టింపు లెందుకు అంటారు ఈయన, ప్రసాదూను. కానీ నిప్పులు కడిగే వంశమని తమ గురించి ఇప్పటికీ అందరూ చెప్పుకుంటారు. ఈ రోజుకి కూడా సంధ్యావార్చి, యధావిధిగా శ్రీచక్రానికి పూజ చేయనిదే మామగారు ముద్దకూడా ముట్టరు. మన మతం, దేవుడు, పూజలు లాంటి అనేక కట్టుబాట్లలో పెరిగిన తాము తమ కుటుంబంలోనికి శాశ్వతంగా వుండటానికి తీసుకొచ్చే అమ్మాయిలో ఆ నమ్మకాలు అవీ వుండాలని కోరుకోవటం తప్పా? మన సంస్కృతిలో పెళ్ళి ఒక వ్యక్తిగత విషయం మాత్రమే కాదు. అది ఒక కుటుంబ వ్యవస్థ. ఒక సామాజిక వ్యవస్థ. తను వేరు కుటుంబంలోంచి వీరి కుటుంబంలోకి వచ్చి, వీరి వంశాచారాలను, సంప్రదాయాలను వృద్ధి పరచినట్లుగా రేపు తమింటికి రాబోయే అమ్మాయికి కూడా ఆ ఆచారాలన్నిటినీ అమలు పెట్టాల్సిన బాధ్యత లేదా? అందుకు అనువైన స్వభావం వుందా లేదా అని తను ఆలోచిస్తానంటే అది అనవసరం అంటారేమిటి ఈయన?! రోజులు ఎంతగా మారినా ఇలాంటి విషయాలలో మన కుటుంబవ్యవస్థ ఏమీ మారలేదు కదా! లేక మారినా తను గుర్తించటం లేదా?' ఇలా సాగుతున్నాయి గాయత్రి ఆలోచనలు.

"అమ్మా! ఏమిటి ఆలోచిస్తున్నావు? నేను Hospital duty చేసి అలసిపోయి ఆలస్యంగా ఇంటికి రావటం కూడా నువ్వు గమనించ లేదంటే మళ్ళీ నువ్వు నా పెళ్ళి గురించి ఆలోచించటం మొదలు పెట్టావన్నమాట. లేక నాన్నతో ఏవన్నా వాదులాట జరిగిందా?"



16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

హాస్యంగా అంటూ ప్రసాదు వచ్చి వాళ్ళ అమ్మ పక్కన కూర్చున్నాడు.

"మీ అందరికీ ఈ విషయం అంటే అంత నవ్వులాట అయిపోయింది" తెచ్చిపెట్టుకున్న కోపంతో అంది గాయత్రి.

"నీకోసం ఇండియాలో వున్న అమ్మాయిని చూడాలా లేక ఇక్కడే అమెరికాలో వుంటున్న అమ్మాయిని చూడాలా అని మీ అమ్మ ఎంత ఆలోచించినా ఇప్పటికీ తేల్చుకోలేకుండా వుంది", అన్నాడు ఆనంద రావు ప్రసాదుతో. "మనందరికీ నచ్చటం ముఖ్యం కానీ, ఆ అమ్మాయి ఎక్కడ వున్నా నాకేమీ అభ్యంతరం లేదు. కానీ ఇండియాలో వుంటే మాత్రం కనీసం ఫోను కమ్యూనికేషన్‌కి అందుబాటులో వున్నచోట వుంటే చాలు. జీవితం అంతా కలిసి గడపాల్సిన వ్యక్తిని ఒక అరగంటసేపు కలుసుకుని, ఆపాటి పరిచయంతో తృప్తిపడి ఇంత పెద్ద commitment కి సిద్ధపడమంటే మాత్రం అది నావల్లకాదు. అలా అని పదేపదే ఇండియాకి పరుగెత్తమంటే కూడా నాకు సాధ్యం కాదు. అందుకని కనీసం కొన్నిసార్లయినా ఆ అమ్మాయితో మాట్లాడటానికి ఫోను అందుబాటులో వుంటే చాలు. దీనికి వాళ్ళ పెద్దవాళ్ళు ఏమీ అభ్యంతరాలు పెట్టకూడదు" సోఫాలో వెనక్కు వాలుతూ నెమ్మదిగా అన్నాడు ప్రసాదు.

"నీ TOEFL, GRE లాంటి కండిషన్స్‌కి ఇప్పుడు ఇంకొకటి add అయిందన్నమాట" అన్నాడు ఆనందరావు హాస్యంగా.

"నాన్నా! మీరు నావైపు నుండి ఆలోచించండి. నాకు career oriented అమ్మాయిలంటే ఇష్టం. ఇక్కడి కొచ్చిన తర్వాత ఏదన్నా చదవాలన్నా, ఏదన్నా career build up చేసుకోవాలన్నా దానికి కావలసిన హంగులు ముందుగా సిద్ధం చేసుకోకపోతే ఎలాగ? అలా కాని పక్షంలో కనీసం ఇక్కడికి వచ్చిన వెంటనేనన్నా ఆ పరీక్షలు అవీ చకచకా పూర్తిచేసే సామర్థ్యం అన్నా వచ్చి వుండాలి. ఏ చదువు, ఏ వృత్తి అన్న విషయాలలో నా కెలాంటి పట్టింపులూ లేవు. ఏదో ఒక చదువు, ఏదో ఒక కెరీర్ మాత్రం వుండాలి నా భార్యకు", ఖచ్చితంగా చెప్పేసాడు ప్రసాదు.

"ప్రసాదూ! మామయ్య దగ్గరనుండి ఇవాళ వుత్తరం వచ్చిందిరా. వాళ్ళకి బాగా తెలిసినవారి అమ్మాయి వుందిట. మంచి కుటుంబం, చూడటానికి కూడా బాగుంటుందిట, ఇంగ్లీషు లిటరేచర్‌లో యం.ఏ." అని గాయత్రి ఏదో అనబోతూ వుంటే ఆమెను పూర్తి చేయనీయకుండా మధ్యలోనే అడ్డు వచ్చాడు ప్రసాదు.

"ఇంగ్లీషు లిటరేచరులో యం.ఏ. తెలుగు మీడియంలో చేసిందా అమ్మా?" ప్రసాదు అల్లరిగా అంటూంటే అతనితో పాటు ఆనందరావు కూడా నవ్వటం మొదలుపెట్టాడు. ప్రసాదు ఇలా జోక్ చేయటానికి కారణం లేకపోలేదు. అతను రెసిడెన్సీలో చేరేముందు గాయత్రి, ఆనందరావులతో పాటు ఇండియా వెళ్ళాడు. అప్పుడు అతని మేనమామ అన్నివిధాలా మంచి సంబంధం అంటూ ఒకమ్మాయిని చూడటానికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేసాడు. ఆ అమ్మాయి హిస్టరీలో యం.ఏ. తెలుగు మీడియంలో చేసిందిట.ఆనందరావు వాళ్ళు ఏ నిర్ణయమూ తీసుకోకమునుపే ఆ అమ్మాయి ఇంగ్లీషులో ధారాళంగా కాదు కదా, అసలు కొంచెం కూడా మాట్లాడలేదని తెలిసిపోవటంతో ఇంక ఆ విషయంలో ముందుకి అడుగు వేయటం ప్రసాదుకి ప్రాక్టికల్‌గా అనిపించలేదు. "ఈ దేశానికి తీసుకొచ్చిన తర్వాత ఇంగ్లీషులో కోర్సులూ అవీ చేయించి అంతా మళ్ళీ scratch నుండీ మొదలుపెట్టించే ఓపిక, సహనం నాకులేవు నాన్నా" అనేసాడు. గాయత్రి, ఆనందరావులు కూడా ఏమీ అనలేకపోయారు. ఈ సమస్యలేవీ లేని అనువైన సంబంధాలు ఇంకా కొన్ని దృష్టిలో వున్నా ప్రసాదు మళ్ళీ రెసిడెన్సీ ప్రోగ్రాంలో జాయిన్ అవాల్సిన రోజు దగ్గరవటంతో టైము లేక వారెవరినీ చూడకుండానే వెనక్కు వచ్చేసారు. అదంతా గుర్తు వచ్చి ప్రసాదు, ఆనందరావు ఇంకా నవ్వుతూనే వున్నారు. "ఇండియా సంబంధం అంటే టైమ్ ఒకపెద్ద సమస్య అమ్మా!" అన్నాడు నవ్వటం ఆపి ప్రసాదు.

"ఇండియా సంబంధాలంటే నువ్వేమో ఇలా మాట్లాడతావు. అమెరికా సంబంధాలంటేనేమో మీ అమ్మ అమ్మాయి స్వభావం ఎలాంటిది, అలవాట్లు ఎలాంటివి, తెలుగులో కనీసం మాట్లాడటం అన్నా వచ్చునా అంటూ ఆలోచిస్తుంది" హాస్యంగా అన్నాడు ఆనందరావు.

"తెలుగు మాట్లాడటం వచ్చి వుండాలని అమ్మ ఇంతగా ఎందుకు insist చేస్తోందో నాకు తెలియటం లేదు" అయోమయంగా అన్నాడు ప్రసాదు. "ఎందుకా? తెలుగు మన మాతృభాష కాబట్టి. మాతృభాష, మాతృదేశం కన్నతల్లితో సమానం కాబట్టి, మన సంప్రదాయం, మన ఆచార వ్యవహారాలు మన సంస్కృతి అన్నీ మనభాషతో ముడిపడి వున్నాయి కాబట్టి. ఏ బిడ్డ జీవితం అయినా పుట్టగానే ముందుగా తమ కుటుంబంలోంచి, చుట్టువున్న తమవారి భాషలోంచే మొదలవుతుంది కాబట్టి. ప్రసాదూ! నీకు తెలుగు నేర్పటానికి నేనెంత కష్టపడ్డానో మర్చిపోయావా?" కోపంగా, ఆవేశంగా అంది గాయత్రి. ఆమెకు ఒక్కసారి ప్రసాదు బాల్యం గుర్తొచ్చింది. ప్రసాదు స్కూలుకి వెళ్ళక మునుపు అంతా తెలుగులోనే మాట్లాడేవాడు. కానీ స్కూలులో అమెరికన్ పిల్లలతో interaction మొదలెట్టాక క్రమంగా తెలుగు మాట్లాడటం అప్రయత్నంగానే తగ్గిపోయింది. అప్పుడు గాయత్రి పడ్డ ఆందోళన అంతా ఇంతా కాదు. తెలుగులోనే మాట్లాడి తీరాలని నియమాలు పెట్టేది. ఆ నియమాలను వుల్లంఘిస్తే అంత చిన్న వయసులోనే రకరకాలుగా శిక్షలు వేసేది. సెలవులలో, తీరిక సమయాలలో తెలుగు చదవటం,రాయటం కూడా నేర్పాలని, అందుకు సహాయంగా వుంటుందని పెద్ద బాలశిక్ష, చందమామ, బొమ్మరిల్లు లాంటి పుస్తకాలు ఇండియానుండి తెప్పించేది. సులభంగా పలికి, అర్థం చేసుకోగలిగే వేమన శతకం, సుమతీ శతకంలోని పద్యాలు ప్రసాదు చేత పదేపదే వల్లె వేయించేది. ఇంకా వుత్సాహం కలిగించేందుకు వీటన్నిటికీ ప్రతిఫలంగా ప్రతి సమ్మరులోనూ ఒక పదిరోజుల పాటు ప్రసాదుకి నచ్చిన చోటుకి తీసుకెళ్ళి తిప్పేది. మంచి తెలుగు సినిమాలు చూపించేది. మంచి తెలుగు పాటలు పదే పదే వినిపించేది. నలుగురిలో వున్నప్పుడు ఏ భాష మాట్లాడినా, ఇంట్లో వున్నప్పుడు, చుట్టాలు, బంధువులతో మాట్లాడుతున్నప్పుడు మాత్రం తెలుగులోనే మాట్లాడి తీరాలని గట్టి కట్టడి పెట్టేది. తను ఎందుకు ఇలా నియమాలు పెడుతోందో, ఇదంతా ఎందుకు చేస్తోందో ప్రసాదుకి అర్థం కాని వయసునుండీ ఓపిగ్గా, శాంతంగా విడమరిచి చెప్పేది. వయసు వికసించి జ్ఞానం వచ్చిన కొద్దీ ప్రసాదుకి గాయత్రి తాపత్రయం, తపన అర్థం అయ్యాయి. క్రమంగా అతను ఇంట్లో తెలుగు మాట్లాడటమే కాదు, తప్పులు లేకుండా తెలుగు చదవగలడు, రాయగలడు కూడా. ఇతరులు

తనని చూసి చాదస్తం అని నవ్వినా, తను ఆ హేళనలన్నీ పట్టించుకోకుండా పడిన కష్టానికి తగిన ఫలితం లభించింది అని గాయత్రి సంతోషపడుతూ వుంటుంది. గర్వపడుతూ వుంటుంది కూడా. "నీ కొడుకు కాబట్టి నువ్వు ఎన్ని ఆంక్షలు పెట్టినా అర్థం వుంది. కానీ నీ కోడలి విషయంలో కూడా నువ్విలాంటి నియమాలు పెట్టడం అస్సలు ప్రాక్టికల్‌గా లేదు" అన్నాడు ఆనందరావు.

"మీ వంశం అంతటికీ ఒక్క వారసుడు. మీ ఇంటిపేరు నిలబెట్టే ఒక్క మగ వంశాంకురం. వాడికి అన్నీ పద్ధతిలో జరగాలని, ఎవ్వరూ వేలు పెట్టి చూపించటానికి ఏ వంకలూ వుండకూడదని నా తాపత్రయం" అంది గాయత్రి.

"దానికీ, భాషకీ ఏం సంబంధమో నాకు అర్థం కావటం లేదు. ఈ దేశంలో అలాంటి ఆడపిల్లలు దొరకటం చాలా కష్టం. నీలాగా భాషకి ఇంత ప్రాధాన్యం ఇస్తూ పిల్లల్ని పెంచేవారు ఈ రోజుల్లో, ఈ దేశంలో చాలా తక్కువమంది వుంటారు" అన్నాడు ఆనందరావు కొంచెం విసుగ్గా.

"అన్నీ చెప్పినా కూడా మళ్ళీ మొదటికి వచ్చారేమిటి? మన భాష, మన తెలుగుతనం అంతా మన తరంతోనే అంతం అవ్వాలనా మీ ఉద్దేశం? ఇదంతా నా స్వార్థం కోసం అనుకుంటున్నారా?" అంది కోపంగా గాయత్రి.

"ఆ అమ్మాయి అన్ని విధాలా నచ్చి ఒకవేళ తెలుగు రాకపోవటం ఒక్కటే లోపం అనుకుంటే, పోనీ ఆ తెలుగేదో నేను నేర్పిస్తాలే అమ్మా" అన్నాడు ప్రసాదు వాతావరణాన్ని తేలిక పరచటానికి ప్రయత్నిస్తూ.

"ఏడిసావులేరా! మీ చదువులు, వుద్యోగాలు, ఇంత బిజీ లైఫ్ పెట్టుకుని, కొత్తగా పెళ్ళి చేసుకున్న అమ్మాయికి అన్నింటికంటే ముందు అన్ని పనులూ మానేసి తెలుగు నేర్పిస్తూ కూర్చుంటావా? అలా అంటే నేను నమ్మేసి సంతోషపడిపోతాననుకుంటున్నావా? ఈ ఇచ్చకాల మాటలెప్పటి నుండి నేర్చుకున్నావు?" నిజమైన కోపం పోగా ఇప్పుడు అబద్ధపు కోపాన్ని నటిస్తూ అంది గాయత్రి. "ప్రసాదూ! మీ అమ్మతో వాదించలేము. గాయత్రీ! ఇవేనా నీ నియమాలు! ఇంకా వేరేవి ఏమన్నా మర్చిపోయావా?" అన్నాడు ఆనందరావు వేళాకోళంగా.

"నాన్నా! శాఖాహారం, పాకశాస్త్ర ప్రావీణ్యత, పోనీ ప్రవేశం వీటి సంగతి మర్చిపోయారు మీరు" అంటూ ప్రసాదు నవ్వుతూ గుర్తు చేసాడు తండ్రికి.

"మీ ఇద్దరికి నేనంటే వేళాకోళం ఎక్కువైపోయింది. వాస్తవం ఆలోచించండి. ఎన్నిరోజులని బయట తింటారు? ఇదేమన్నా ఒకసారితో, ఒకరోజుతో అయిపోయే పనా? పైగా నేను రోజూ ఇంట్లో చేసిపెట్టే మనకమ్మటి భోజనానికి, ఆ రుచులకి అలవాటు పడిన మీరు వేరే విధమైన తిండి తినగలరా? పాకశాస్త్రంలో ప్రావీణ్యత అక్కరలేదు. కనీసం ప్రవేశం, అది కూడా లేకపోతే నేర్చుకోవాలన్న ఆసక్తి అయినా వుంటే చాలు. వంట నేర్చుకోవటం భాష నేర్చుకోవటం అంత కష్టం కాదు. ఒక పదిసార్లు చేస్తే అదే వచ్చేస్తుంది. ఇంక శాఖాహారం సంగతి అంటారా, అమెరికన్సు కూడా ఇప్పుడు ఆరోగ్యం కోసం మాంసాహారం మానేస్తే మంచిదంటున్నారు. అదీగాక నిప్పు కడిగి, నిత్యాగ్నిహోత్రం చేసే మీ ఇంట్లోకి మన ఆహార నియమాలన్ని తప్పించి మాంసాహారం తినే అమ్మాయిని ఎలా కట్టబెటతామండి?" ఆందోళనగా అంది గాయత్రి.

"శివశివా! ఇంక నీ కొడుక్కి పెళ్ళి కాదు. ఇవి వుంటే అవి కావాలని అవి వుంటే ఇవి కావాలని, ఇవన్నీ వుంటే కూడా ఇంకా ఏవేవో కావాలని నీలాగా ఇలా హిరణ్యాక్ష వరాలు కోరే వారితో చాలా కష్టం. వారికి తృప్తి కలిగించటం సాధ్యమయ్యే పని కాదు. నువ్వు పెట్టే ఈ సవాలక్ష నియమాలు, నీ కొడుకు ఆశలు, మా నాన్న జాతకాల పట్టింపులు - ఇవన్నీ తీరేసరికి ఆ పుణ్యకాలం కాస్తా గడిచిపోవటం ఖాయం. మిమ్మల్ని అందరినీ చూస్తుంటే కోడలి గురించి ఎటువంటి కోరికా లేని మనిషిని నేను ఒక్కడినే కనిపిస్తున్నాను. ఒక్క సంతానం పెళ్ళికే ఇంత కష్టంగా వుంది. ఇంక పదిమంది పిల్లలు వుంటే పరిస్థితి ఇంకా ఎంత కష్టం అయ్యేదో? బహుశా నాకు పిచ్చి ఎక్కి వుండేది" అంటూ అక్కడ నుండి వెళ్ళటానికి లేచాడు ఆనందరావు.

"మీకన్నీ వేళాకోళాలే! పెద్దవాళ్ళు ఏ నియమాలు పెట్టినా మన మంచి కోసమే! జాతకాలు కుదరాలని మామగారు అంటున్నారంటే దాంట్లో మనకి తెలియని మంచి ఏదో దాగి వుందని గ్రహించండి" అంది గాయత్రి. కానీ ఆమె మాటలు ప్రసాదు, ఆనందరావు ఇద్దరూ వినలేదు. ఇద్దరూ అక్కడనుండి లేచి వెళ్ళిపోయారు.

ఇలా ఇంకొన్ని నెలలు గడిచిపోయాయి. ఒకరోజు శనివారం ఉదయం గుడిలో దేవుని సుప్రభాతాన్ని చూసి, కొడుకు పేర అర్చన చేయించి, మంచి అమ్మాయిని కోడలిగా ఇవ్వమని ఆ దేవుడిని మనసారా ప్రార్థించి ఇంటికి వచ్చింది గాయత్రి. హాల్లో ప్రసాదు, ఆనందరావు ఇద్దరూ ఏదో సీరియస్‌గా మాట్లాడుకుంటున్నారు. గాయత్రి ఇద్దరికీ ప్రసాదం ఇస్తూ "తండ్రీ కొడుకులు అంత సీరియస్‌గా మంతనాలు ఆడుతున్నారేమిటి? ఇద్దరూ కలిసి నామీద మళ్ళీ యుద్ధం లాంటిదేమన్నా ప్రకటిస్తున్నారా?" అంది నవ్వుతూ.

గుడికి వెళ్ళినప్పుడల్లా గాయత్రి చాలా ప్రశాంతంగా, ఆనందంగా వుంటుంది. ఆమెతో ఏం మాట్లాడాలన్నా అది చాలా మంచి సమయమని వారిద్దరికీ తెలుసు. ఆనందరావే మొదట సమాధానం చెప్పాడు, "యుద్ధం లాంటి నష్టాలేవీ కావు గాయత్రీ! నీకు, నీ వంశానికి చాలా లాభం కలిగించే విషయం ఒక్కటి ప్రసాదుచెప్తుంటే వింటున్నాను" అన్నాడు నవ్వుతూ.

"ఏమిటండీ అంత లాభదాయకమైన విషయం? కాస్త నాక్కూడా చెప్పండి మరి. ఏదన్నా లాటరీ గెలిచారా? లేక ఏవన్నా నిధులు దొరికాయా?" సోఫాలో కూర్చుంటూ కులాసాగా ప్రశ్నించింది గాయత్రి.

"నిధే మరి. మంచి కోడలు దొరకటం అంటే లాటరీ గెలవటంతో సమానమేగా ఈ రోజుల్లో" అన్నాడు ఆనందరావు.

ఏమీ అర్థం కాక ప్రశ్నార్థకంగా చూస్తున్న గాయత్రితో "ఇంక కోడలి కోసం నువ్వు కష్టపడి వెతకక్కరలేదు గాయత్రీ! నీకన్ని విధాలా నచ్చే కోడలిని నీ కొడుకు ఎన్నిక చేసేసాడు. ఆ అమ్మాయి నువ్వు కోరుకున్నట్లు గుణవంతురాలు, బుద్ధిమంతురాలు, చదువుకున్నది, రూపవతి, మంచి కుటుంబంలోంచి వచ్చింది. శాఖాహారి, పూజలు, పునస్కారాలు చేస్తుంది. ఇంతకంటే ఇంక నీకు వేరే ఏం కావాలి? నీ కొడుక్కి కూడా నచ్చేలాగా మంచి కెరీర్ వుంది. ఎందుకంటే ఆ అమ్మాయి కూడా వాడితో పాటే రెసిడెన్సీ చేస్తోంది. ఇద్దరూ మెడిసిన్ చదివే రోజులనుండీ క్లాస్‌మేట్స్. అయినా ఇలాంటి స్నేహం ఈ మధ్యనే కుదిరిందట. అమ్మయ్య! మీ ఇద్దరి కోరికలు ఇలా నేను ముసలివాడి నవ్వకముందే తీరబోతున్నాయంటే పట్టలేనంత

# TELUGU FINE ARTS SOCIETY

## తెలుగు కళా సమితి

Cordially Invites you to
Sri Vyayanaama Samvatsara






# UGADI
# Celebrations & Competitions

**With TANA Support**

**at Matwan High School,**
**Atlantic Avenue, Aberdeen, NJ 07747**

## On Saturday, April 22, 2006, 1.00 PM to 11.00 PM

**Competitions (need preregistration) in Singing and Dance (Classical, Folk and Movie), Comedy Skits, drawing/painting and Telugu Vantalu (Sweets & savories)**
*(for more details and registration form see tfas.net)*

**Registration Starts: 12.30 PM**
**Dinner & Social Hour: 5.30 - 7 PM**
**Cultural Program : 7 - 11 PM**
**The competition winners will participate in the prime time cultural program.**
**Special music concert and dance ballet are planned**

**Donation: Members $12, Non-Members $15, Children (5-10 years) $8**

For more information, please contact

| | | | |
|---|---|---|---|
| Dr. Ramakrishna Seethala | 609 936-9195 | Dr. Prem Nandiwada | 732 683-0827 |
| Dr. Rathnam Chaguturu | 609 275-9521 | Dr. Sunita Kanumury | 973 366-7705 |
| Mrs. Manju Bhargava | 973 983-0596 | Mrs. Madhavi Vemuri | 732 251-4983 |
| Mr. Sudhakar Rayapudi | 973 208-8957 | Dr. Janani Krishna | 732 957-0404 |
| Mr. Subbarao Pingali | 973 635-2467 | Mr. Damu Gedala | 856-577-7112 |
| | | Mrs. Saroja Sagaram | 215 699-6367 |

For Directions & details please visit TFAS Home Page@ **http://www.tfas.net**

సంబరంగా వుంది సుమా!" చకచకా ఆ అమ్మాయి గురించిన వివరాలన్నీ ప్రసాదు తరపున వకాల్తా తీసుకున్న లాయరులాగా చెప్పేసాడు ఆనందరావు కొంచెం హాస్యాన్ని కూడా జోడించి. "అదంతా సరేనండీ, ఇంతకీ ఆ అమ్మాయి అసలు ఎవరు? మనవాళ్ళేనా? ఇంటి పేరేమిటి?" సంభ్రమంలోంచి తేరుకుంటూ ఆతురతగా ప్రశ్నించింది గాయత్రి. ఆ అమ్మాయి గురించిన వివరాలు తెలుసు కోవాలని ఆమె మనసు తహతహలాడుతోంది.

"ఆ అమ్మాయి పేరు అమితా పటేల్. నన్ను పెళ్ళి చేసుకుని మనింటి కోడలైన తర్వాత ఇంక మనవాళ్ళు అయినట్లేగా" ప్రసాదు కల్పించుకుని అన్నాడు.

"పటేలా? అంటే గుజరాతీలా?" అనుమానంగా అడిగింది గాయత్రి. ఆమె కళ్ళముందు మామగారు నిత్యం పూజలు చేసే శ్రీచక్రం, ప్రసాదు తెలుగు మర్చిపోకూడదని తను పడ్డ శ్రమ, ఇంకా ఏవేవో బొంగరంలాగా తిరుగుతున్నాయి.

"అవును, గుజరాతీలే..." అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్న ప్రసాదుని మధ్యలోనే ఆపి ఆనందరావు గాయత్రి పక్కన కూర్చుంటూ మెల్లిగా చెప్పటం ప్రారంభించాడు. "చూడు గాయత్రీ! ఈ దేశంలో ఇన్నేళ్ళుగా వుంటున్నప్పుడు కొన్ని కొన్ని విషయాలలో మనం సరిపెట్టుకోవటం నేర్చుకోవాలి. ఇక్కడైనా ఇండియాలోనైనా, లేదా ఇంకెక్కడైనా సరేపెళ్ళి సంబంధాలలో మనం కోరుకున్నవన్నీ దొరకవు. దొరికితే మంచిదే! కానీ అలా కాని పక్షంలో మూర్ఖంగా మొండితనం మాని దొరికిన వాటితో సర్దుకు పోవటం నేర్చుకోవాలి. ఏ విషయంలో సర్దుకుపోవచ్చు, ఏ విషయంలో కాదు అన్నది ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. ఈ దేశంలో ఇండియాలోలేని చిక్కులు కొన్ని అదనంగా వున్నాయి. ఇదే ఏ అమెరికను అమ్మాయినో ప్రసాదు చేసుకుంటానని పట్టుబడితే ఏం చేసేదానివి? గుజరాతీలు అయితే మాత్రం ఏమైంది? నువ్వు కోరుకున్న గుణాలన్నీ వున్నాయిగా! కులం గురించిన పట్టింపు ఇంక అనవసరం.మనింటి కోడలైన తర్వాత ఇంక మన కులంలో కలిసినట్లేగా! ప్రసాదుకి కూడా మనసుకి నచ్చి, ఇద్దరూ ఒకరంటే ఒకరు అంతగా ఇష్టపడుతున్నపుడు ఇంక అంతకంటే మనకి ఏం కావాలి గాయత్రీ? జాతకాలంటూ ఆ ఆలోచనలేవీ పెట్టుకోవద్దని ఇంక మా నాన్నకు కూడా చెప్పేసా&తను. వారిద్దరి మధ్య అన్యోన్యం వుంటుందో లేదో ననేగా ముఖ్యంగా జాతకాలు చూస్తారు! చెట్టంత ఎదిగి, పెద్ద చదువులు నేర్చి, విజ్ఞులైన వారిద్దరు ఒకరి నొకరిని ఎన్నుకున్న తర్వాత ఇంక మనకి వారిద్దరి మధ్యా పొంతన గురించిన చింతలెందుకు? ఇంక మనకి తెలియని భవిష్యత్తు సంగతి అంటావా, అసలు జాతకాలలో చెప్పినట్లే ఖచ్చితంగా అవుతుందని ఏమిటి నమ్మకం? ఎంత జాతకాలు స్టడీ చేసినా భవిష్యత్తు ఎప్పుడూ మనకు అంతుచిక్కని అర్థం కాని రహస్యమే! అయినా ఎంతవరకూ నిజమో కాదో తెలియని జాతకాలని నమ్ముకుని ఇప్పుడు కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తున్న స్వభావాలను తోసిపుచ్చటం వివేకం అంటావా? అసలు అలా అనుకున్నా పెళ్ళిళ్ళు దైవనిర్ణయాలు అన్నమాట నిజమే అయితే మరి వారిద్దరి జాతకాలలో ఇలాగే రాసిపెట్టి వుందని నమ్మాలి. మన ఆశలు, కోరికలు ఎంత సబబైనవే అయినా ఎంతవరకూ వాస్తవానికి దగ్గరలో వున్నాయి అన్న సంగతి ఆలోచించాలి. నీవి అత్యాశలని, అవి తప్పని నేను అనటం లేదు. కానీ ప్రతీ విషయంలో లాగానే ఈ విషయంలో కూడా పట్టు, విడుపు వుండాలి. ఆశలన్నీ తీరనపుడు ఏ కోరికకు ఎంత ప్రాధాన్యత ఇవ్వాలి అన్నది సరిగ్గా నిర్ణయించుకోవాలి అని మాత్రమే అంటున్నాను. ప్రసాదు ఎన్నిక, నిర్ణయం మీద నాకు నమ్మకం వుంది. ఆ అమ్మాయిని నాకు కూడా పరిచయం చేసాడు. ఇన్నేళ్ళ నా లోకానుభవంతో చెప్తున్నాను. చాలా మంచి పిల్ల, బుద్ధిమంతురాలు. విద్య, వినయం, తెలివి, అణకువ అన్నీ సరైన పాళ్ళలో వున్న విజ్ఞురాలు. నువ్వు ఆశపడినవి ఏవేవి లేవు అన్న విషయం మర్చిపోయి, నువ్వు కోరుకున్న గుణాలు ఏవేవి వున్నాయి అన్న విషయం ఆలోచిస్తే నీకు చాలా మనశ్శాంతి, సంతోషం కలుగుతాయి. మనకున్నది ఒక్కగానొక్క కొడుకు. అపురూపంగా పెంచుకున్నాము. వాడు కూడా ఆ దేవుని దయవలన చక్కగా చదువుకుని వృద్ధిలోకి వచ్చాడు. జీవితంలో చాలా ముఖ్యమైన ఈ దశలో వాడు మనసు చిన్నబుచ్చుకుని బాధ పడుతూంటే మనకి మాత్రం సంతోషమా? రోజులు మారుతున్నాయి గాయత్రీ! వాటితో పాటు మనం కూడా మారక పోతే అవే మనల్ని బలవంతంగా మార్చేసి మనల్ని వుక్కిరిబిక్కిరి చేసేస్తాయి. నా మాటలన్నీ ప్రశాంతంగా ఆలోచించు గాయత్రీ!" భార్య భుజాల చుట్టూ చేతులు వేసి, తన మనసులోని ప్రేమంతా తన మాటల్లో రంగరించి, ఎంతో నిదానంగా, అనునయంగా విడమరిచి చెప్పాడు ఆనందరావు.

గాయత్రి మౌనంగా అంతా వింది. ఎందుకో ఆమె కళ్ళ నిండుగా నీళ్ళు వచ్చేసాయి. దుఃఖం పొంగుకుని వచ్చేసింది. "మీరిద్దరూ కలిసి కూడబలుక్కుని నన్నిలా..., పోనీలెండి, ఇప్పుడా మాటలన్నీ ఎందుకు? ఇంతకీ మీరు అంతగా పొగిడే ఆ సుగుణాలరాశి, ఆ ఒప్పులకుప్పని మరి నాకెప్పుడు చూపిస్తారు? కోడలైనా, కూతురైనా నాకు ఆ అమ్మాయేగా! మరి నాకు మాత్రం చూడాలని వుండదా?" అంది కన్నీరు తుడుచుకుంటూ.

"అంటే... అంటే... నువ్వు ఒప్పుకున్నట్లేగా!?" సంభ్రమం, ఆనందం కలగలిపిన గొంతుతో అన్నాడు ఆనందరావు. గాయత్రి ఏడ్చి, రాగాలుపెట్టి ఏం గొండవ చేస్తుందో, ఆమెకి ఎలా నచ్చచెప్పాలోనని రకరకాలుగా రిహార్సల్సు వేసుకున్నాడు అతను ప్రసాదుతో పాటుగా. ఇప్పుడా అవసరం ఏదీ లేకుండానే గాయత్రి ఇంత తేలికగా ఒప్పుకుంటే అతను నమ్మలేకుండా వున్నాడు.

"అమ్మా! మా అమ్మ మం...చింది" సంతోషంతో పెద్దగా అరుస్తూ ప్రసాదు వచ్చి తల్లిని గట్టిగా కౌగిలించుకున్నాడు. చిన్నప్పుడు తను అడిగిన వస్తువు ఇచ్చేస్తే ఏడుపుమాని సంతోషంతో నవ్వేసి కేరింతలు కొట్టే ప్రసాదు గుర్తొచ్చాడు గాయత్రికి. "పిచ్చివెధవ. ఏదొచ్చినా పట్టలేము" అనుకుంది కొడుకుని మురిపెంగా చూసుకుంటూ.

"అమ్మా! అమితకి తెలుగు నేర్పటం అప్పుడే మొదలెట్టేసాను. ముందుగా అత్తయ్యా అనటమే నేర్పిస్తాలే" తెలివిగా, అల్లరిగా, హాస్యంగా అన్నాడు ప్రసాదు నవ్వుతూ.

"పోరా, అన్నీ టక్కరి వేషాలు బాగా నేర్చావు" అంటూ ముద్దుగా కొడుకు మీద విసుగు నటిస్తూ మనస్ఫూర్తిగా, హాయిగా నవ్వేసింది గాయత్రి. ఆనందరావు కూడా ఆమెతో, ప్రసాదుతో కలిసి నవ్వటం మొదలెట్టాడు. ఆ ముగ్గురి నవ్వులతో ఆ ఇల్లంతా ప్రతిధ్వనించింది.

**Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P**

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

# అమెరికాలో అద్దె కొంప

డాక్టరు. గవరసాన సత్యనారాయణ

అమెరికాలో కొత్త ఉద్యోగం. భారత్ నుండి తెచ్చిన రెండు పెట్టెల సామానుతో సంసార్ఠం ప్రారంభం. డబ్బులేక శ్రీమతికి టికెట్టు కొనలేకపోవుటవల్ల ఏకాంత జీవితం. ఒక్కడికి అయినా ఇల్లు కావాలిగదా! అద్దె కొంప కోసం వేట ప్రారంభం.

అమెరికాలో ఉన్న బోస్టన్ నగరం గురించి అందరికి తెలుసు. బోస్టన్ శివార్లలో బెడ్‌ఫర్డ్ పట్టణం ఉంది. ఆ ఊళ్లో ఉన్న ఆసుపత్రిలోనే నాకు ఉద్యోగం లభించింది. మా ఊరు"బెడ్‌ఫర్డ్" ఎందుకు ప్రసిద్ధి పొందిందో తెలుసా? అని సహ ఉద్యోగులు అడిగితే నోరు వెళ్లబెట్టాను. అమెరికాలో కొన్ని రాష్ట్రాలు కలసి సంయుక్త రాష్ట్రాలుగా ప్రకటించిన సందర్భంలో, నూతన దేశానికి అవసరమయిన పతాకం తయారు చేసిన ఘనత "బెడ్‌ఫర్డ్" పట్టణానికి దక్కింది. అదేకాదు రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన పట్టణం. ఆచరిత్ర అక్కడ ఉన్న సిమెటెరీని సందర్శిస్తే తెలుస్తుందట!

అమెరికాలో ఎక్కడికి వెళ్లినా, ఏ పట్టణం చూసినా, ఆ పట్టణ ప్రజలు మా ఊరు గొప్పది, మా ఊరిలో ప్రథమంగా "ఈపని" చేసాము లేక మా ఊరిలో మొట్టమొదటసారిగా "ఇది కట్టాం" అని చెప్పుకుంటారు. ఇలా చెప్పుకోవటం నిజానికి, హైప్ కి మధ్య ఉంటుంది. ఊరుగొప్పదే. కాని నేను ఉండటానికి ఇల్లు కావాలి. శ్రీమతిని భారత్ నుండి తీసుకుని రావాలి. ఇల్లు వెదకటం ప్రారంభించాను. భారత్‌లో సొంత ఇంట్లో ఉన్న వాడికి, అపార్టుమెంటులో ఉండాలంటే కష్టమే. అందువల్లన న్యూస్ పేపర్లలో పడిన 'ఏడ్స్' ను చూసి, అద్దెకు ఇళ్లు దొరుకుతాయా అని అన్వేషణ మొదలుపెట్టాను. హోటల్‌లో ఉండుటవల్లన, రోజుకి రోజుకి చెల్లించవలసిన బిల్లు పెరిగిపోతోంది. తొందర్లో ఓ ఇంటిని అద్దెకు తీసుకోవాలి.

'ఏడ్స్' లో ఇచ్చిన అద్దె ఇళ్ల అడ్రస్సులను కాగితంపై రాసాను. వాటి రెంట్ ఎంతో, నిబంధనలేమిటో చదివి, తక్కువ అద్దెకు లభించే ఇంటికోసం వేట ప్రారంభించాను. కాలినడకను పోయి అద్దె ఇళ్ల కోసం వెదకటం అమెరికాలో సాధ్యం కాదు. కారులో మెల్లగా డ్రయివ్ చేస్తూ అడ్రస్సులున్న కాగితాన్ని స్టీరింగ్ వీలుకి సెల్లోఫేన్ టేప్‌తో అతికించి, అడ్రస్ ఉన్న ఇంటికోసం బయలుదేరాను. పసుపుపచ్చటి గీత రోడ్‌ను రెండు ముక్కలుగా చీలుస్తూ నా కారుతో పాటు ప్రయాణం చేస్తున్నది. అమెరికాలో రోడ్‌కు కుడివైపున ఉన్న భాగంలోనే కారు నడపాలి. పాత అలవాటు ప్రకారం రోడ్‌కు ఎడమవైపు డ్రయివ్ చేస్తే ఏక్సిడెంట్ తథ్యం. అందుకనే వళ్లు దగ్గర పెట్టుకుని, మెల్లగా కారును పసుపు పచ్చని గీతకు కుడివైపున ఉన్న రోడ్ పై నడుపుతున్నాను. కుడివైపున అందమైన చెట్లు, అందమైన పార్కు కన్పించింది. పార్కులో అక్కడక్కడా అమెరికన్ ఫ్లేగ్స్ నేలకు గుచ్చిఉన్నాయి. శబ్దకాలుష్యం లేని వాతావరణం. రద్దీలేని రోడ్. డ్యూటి నుండి వచ్చినవాడికి హాయిగా నిద్రపోవటానికి వీలయే ప్రశాంతత ఉన్నచోటు ఇది. సిమెటరీని ఆనుకునే ఉంది అద్దెకు ఇస్తామన్న ఇల్లు. ఇంటి ముందు కారు ఆపి, ఇంటిని పరిశీలించటానికి వెళ్లాను. ఇల్లు కట్టి పది సంవత్సరాలు అయిఉంటుంది. ఖాళీగా ఉంది. చుట్టూ పూలమొక్కలు, లాన్ సుందరంగా ఉన్నాయి. ఇరుగు, పొరుగూ వృక్షాలే. వంద గజాల దూరంలో మరో ఇల్లు. అద్దె తక్కువ. ఇల్లు కొత్తగా ఉంది. ఆకర్షణీయంగా ఉన్న ఇల్లు నా మనస్సును ఆకట్టింది. ఇదే నేనుండదల్చుకున్న ఇల్లు అని నిర్ణయానికి వచ్చాను. రెంటల్ ఏజంటుతో మాట్లాడి, రాతకోతలు (రెంటల్ కాంట్రాక్టుపై రాతలు, చెక్కు బుక్‌లో కోతలు) అయిన తర్వాత గృహప్రవేశం చేసాను.

అమెరికా ఇళ్లలో వంట చెయ్యటానికి వంటగది అన్ని పరికరాలతో నిండి ఉంటుంది. నాలుగు పొయ్యలు ఉన్న గేస్ రేంజ్, రొట్టెలు బేక్ చెయ్యడానికి ఆవెన్, వంట పాత్రలు కడుగుటకు స్టెయిన్‌లెస్ సింక్, నిరంతర నీటి సరఫరా, అందులో వేడి నీళ్లు, చన్నీళ్లు కలసి తగురీతిలో వెచ్చగా ఉన్న నీళ్లు రావటానికి కుళాయి ఉన్నాయి. కుకింగ్ రేంజి ప్రక్కన ఫ్రిజ్ ఉంది. లివింగ్ రూముకి, బెడ్ రూముకి వాయిదాలపై చెల్లించే పద్ధతిలో ఫర్నిచర్ కొన్నాను. స్వయంపాకం మొదలుపెట్టాను. ఆసుపత్రిలో 12 గంటలు పనిచేసి, వంటచేసి, భోజనం చేసేటప్పటికి నిద్ర ముంచుకుని వచ్చేది. ఉద్యోగానికి పోవటం, ఇంటికి రావటం, వంట చేసి భోజనానంతరం నిద్రకు ఉపక్రమించటం, ఇలా నా దినచర్య చక్రం గిర్రున నెల రోజులు తిరిగిపోయింది.

అర్ధరాత్రి. గాఢమైన నిద్రలో ఉన్నాను. ఇంటిబెల్ మ్రోగింది. "ఎవరబ్బా?" అని లేచి, నైట్ గౌను వేసుకుని, తలుపు తీసాను. పోలీసులో, ఏంబులెన్స్ క్రూ, నైబర్‌హుడ్ వాచ్ వారో వచ్చి ఉంటారని ఊహించాను. ఎదురుగా డెబ్బై ఏళ్ల వృద్ధుడు కేక్‌ను అందమైన అట్టపెట్టెలో పెట్టినదానిని నా చేతికి ఇచ్చి "వెలకం టు ది నైబర్‌హుడ్" అని గ్రీట్ చేసి, లోపలికి రావచ్చునా? అని అడిగాడు.

కేక్‌ను తీసుకున్న తరువాత పెద్దాయనకు "నో" చెప్పాలని అనిపించలేదు. ఒక్కసారి మేలుకొన్న తరువాత వెంటనే నిద్ర రాదు. అందుకని "ప్లీజ్, కమిన్" అన్నాను.

సోఫాలో కూర్చున్నాడు. ఆరు అడుగుల పొడవు, స్థూలకాయం, తెల్లని చర్మం, మెరుస్తున్న కళ్లు, ఆర్థ్రైటిస్ తో వంకర్లు తిరిగిన వేళ్లు. పొడవాటి గౌను వేసుకున్నాడు. కాళ్లు కన్పించలేదు. తన కథ చెప్పాడు. తాత నానమ్మలు ఐర్లాండ్ నుండి ఓడలో వచ్చారట. బెడ్‌ఫర్డ్‌లో స్థిరపడ్డారు. ఏపిల్ చెట్లు పెంచి, ఏపిల్స్ నుండి సైడర్ (రసాన్ని) తీసి అమ్మేవారట. తండ్రి ఎలక్ట్రిషియన్‌గా పని చేసేవాడు. తల్లి జర్మనీ దేశానికి చెందిన స్త్రీ అట. డాక్టర్ "నాలో జర్మన్ రక్తం, ఐర్లాండ్ రక్తం కలసి ఉన్నాయి. అందువల్ల నా ప్రవర్తన ఎలా ఉంటుందో ఊహించగలరా?" అన్నాడు. జర్మనీ వాళ్లు యంత్రాలను తయారుచెయ్యటం, బిగించటంలో ఆరితేరినవాళ్లు కాబట్టి నీవు ఇంజనీర్‌వి అయివుంటావు. ఐర్లాండ్ దేశీయులు సాయంత్రం అయ్యేసరికి సారామత్తులోనికి జారుకుంటారు. కాబట్టి నీవు ఇంజనీరుగా పనిచేస్తూ లిక్కర్‌కు దాసుడవు అయివుంటావు అని ఊహించి చెప్పాను.

Dentistry For All

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

"కంగ్రాట్యులేషన్స్ డాక్టర్! యూ హిట్ ద టార్గెట్!" అన్నాడు. తండ్రి ఎలక్ట్రిషియన్‌గా పనిచెయ్యటం చూసి, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివి, డిగ్రీ తీసుకుని, జీవితం ప్రారంభించాడట. పని ఒత్తిడి నుంచి తప్పించుకోవటానికి, శీతాకాలపు చలికి విరుగుడుగా సారా తాగటం మొదలు పెట్టేడు. బార్‌లో కలసిన అమ్మాయిలతో ప్రేమకలాపాలు చేసేవాడట, తాగుడు ఎక్కువ అయిపోయి లివర్ చెడిపోయి సిర్రోసిస్ వ్యాధి వచ్చింది. తక్కువ మోతాదులో సారా తాగినప్పుడు జతపడిన అమ్మాయిలు సారా మత్తులో ఉన్న వాడిని వదిలి వెళ్లిపోయారు. పెళ్లికాని, ఎలిజిబుల్ బేచిలర్‌గా జీవితాన్ని గడిపాడట. సివిలియన్ లైఫ్‌తో బోరు కొట్టి ఆర్మీలో చేరి, రిటరైన తరువాత బెడ్‌ఫర్డు పట్టణంలో స్థిరపడ్డాడట.

ఉన్న గంటలో జీవితచరిత్ర అంతా చెప్పాడు. కేక్‌ను ఫ్రిజ్‌లో దాయమని, రోజుకొకముక్క కోసుకుని తినమని సలహా చెప్పాడు. వెళ్లపోయేముందు పేరు, అడ్రస్సు అడిగి, కాగితంపై రాసుకుని, ఫ్రిజ్‌కి అంటించాను. "థాంక్యూ టామ్, గుడ్‌నైట్" అని చెప్పాను.

అమెరికాలో వృద్ధులు వంటరి జీవితానికి అలవాటు పడ్డారు. పిల్లలు పెరిగి పెద్దలైన తరువాత ఉద్యోగరీత్యా దూరప్రాంతాలకు పోయి, స్థిరపడిపోతారు. న్యూక్లియర్ ఫ్యామిలీస్‌గా ఏర్పడి ఎవరిదారి వారిదే అని భావించి విడివిడిగా తల్లిదండ్రులనుండి పిల్లలు వేరుగా జీవిస్తారు. సంవత్సరానికి ఒక్కసారి, క్రిస్‌మస్ పండుగ రోజునో, థేంక్స్ గివింగ్ రోజునో కుటుంబ సభ్యులంతా కలసి కబుర్లు చెప్పుకుని విందారగిస్తారు. సంవత్సరంలో ఏ నాలుగు, అయిదురోజులో మినహాయిస్తే, మిగిలిన 360 రోజుల్లో ఒంటరిగా, లైబ్రేరికి పోయి పుస్తకపఠనం చెయ్యటమో, లేక వాలంటీరుగా ఏ ఆసుపత్రిలో అయినా సేవ చెయ్యటమో, లేక సీనియర్ సిటిజన్స్ క్లబ్‌లో చేరి కాలక్షేపం చెయ్యటం ద్వారా వృద్ధులు రోజులను వెళ్లబుచ్చుతారు. డాక్టర్ ఎపాయింట్‌మెంట్ 15 నిముషాలకు పరిమితమైతే, వృద్ధులు 30 నిముషాలు తీసుకుంటారు. వారి బాధలు చెప్పుకోవటానికి డాక్టరు తప్ప మరెవ్వరూ దొరకరు. మాట్లాడే వారు దొరికితే వదలరు వృద్ధులు.

మరో నెల గడిచిపోయింది. మళ్లీ అర్ధరాత్రి కాలింగ్ బెల్ మ్రోత. తలుపు తీసి చూస్తే టామ్ చిరునగవుతో గాలిలో తేలిపోతున్నాడా అన్నట్లు నిటారుగా నిలబడ్డాడు. ఈసారి చాక్‌లెట్లు ఉన్న గిఫ్ట్ బాక్స్ తీసుకుని వచ్చాడు. "మే ఐ కమిన్?" అని అడిగాడు. మాట్లాడటానికి మరో మనిషి దొరక్క ఈ ముసలాడు నా దగ్గరకు వచ్చాడు అని సరిపెట్టుకుని, "ప్లీజ్, కమిన్" అన్నాను.

తనకు చరిత్ర అంటే ఇష్టమని, లైబ్రేరీకి పోయి అమెరికన్ దేశచరిత్ర, యూరోపు చరిత్ర, ప్రధమ ప్రపంచయుద్ధ చరిత్రపై రాసిన గ్రంధాలు చదువుతున్నాడట. "మీకే పుస్తకాలు ఇష్టం?" అని అడిగాడు. భారతదేశ చరిత్ర, యూరోపియను భారతదేశానికి ఎలావచ్చారో, ఎందుకు వచ్చారో తెలిపే చారిత్రక గ్రంధాలు చదవటం నాకు ఇష్టం అని చెప్పాను. మా ఇద్దరి మధ్య యూరోపు చరిత్ర గురించి, యూరోపియన్లు ఏ విధంగా భూగోళాన్ని రెండుగా విభజించి పోర్చుగీసువారు తూర్పుభాగాన్ని, ఆంగ్ల దేశీయులు పశ్చిమాన్ని తీసుకుని ఓడల్లో బయలుదేరి నూతన వ్యాపార మార్గాలను కనుగొన్నారో ఆవిషయాల గురించి చర్చించాము. "డాక్టర్! మీరు బెడ్ ఫర్డు నగర లైబ్రేరీకి వెళ్లారా? " అని టామ్ అడిగాడు. "లేదు. నాడ్యూటీ అయిన తరువాత, ఆసుపత్రి నుండి బయటకు వచ్చేటప్పుటికి లైబ్రేరీ మూసివేస్తున్నారు" అని చెప్పా. "అయితే డాక్టర్! మీకు ఓ మంచి పుస్తకాన్ని లైబ్రరీ నుండి తీసుకుని వచ్చి మీకు ఇస్తాను." అన్నాడు. "థాంక్యూటామ్. లుకింగ్ ఫార్వర్డు టు సీ యూ" అన్నాను.

కాలచక్రంలో మరో 30 రోజులు తిరిగి పోయాయి. మళ్లీ అర్ధరాత్రి కాలింగ్ బెల్ మోత. చిరునవ్వుతో టామ్ ప్రత్యక్షమయ్యాడు. ఈసారి గిఫ్ట్ పేకింగుతో ఉన్న పుస్తకాన్ని ఇచ్చి " ఇది నా బహుమతి డాక్టర్. ఈ రోజు నాపుట్టిన రోజు" అన్నాడు. కోటు జేబులోంచి షాంపేన్ సీసా తీసాడు. చల్లగా ఉంది. మరో జేబు నుండి రెండు షాంపేన్ గ్లాసులు తీసాడు. అవలీలగా షాంపేన్ సీసా బిరడాను తీసాడు. రెండుగ్లాసుల్లో షాంపేన్ పోసి "హేపీడే టు బోత్ ఆఫ్ అజ్" అన్నాడు. "హేపీ బర్త్‌డే టూయూ" అని చెప్పి షాంపేన్ తాగాము.

ఆ మరునాడు ఆసుపత్రిలో "బెడ్ ఫర్డు న్యూస్" అనే పేపరు చదువుతూ, తోటి డాక్టర్లు, నర్సులు సీరియస్‌గా చర్చిస్తున్నారు. దేని గురించి చర్చిస్తున్నారో తెలుసుకోవాలని "లెస్లీ, దేని గురించి మాట్లాడుకుంటున్నారు?" అని నాతో పని చేస్తున్న నర్సును అడిగాను. న్యూస్ పేపరును నాకిచ్చి చదవమంది.

"మిస్టరీ ఆఫ్ ఎ మిస్సింగ్ బుక్" అనే శీర్షిక తో వార్త. థామస్‌పెయిన్ అనే బెడ్‌ఫర్డు వాస్తవ్యుడు 1920 సంవత్సరంలో "ఎ మిస్టిరీ ఆఫ్ ఫస్టు వరల్డు వార్" అనే పుస్తకం రాసాడు. గత పది సంవత్సరాలుగా, థామస్ పుట్టిన రోజున ఆ పుస్తకం లైబ్రేరీనుండి మిస్టీరియస్‌గా మాయమవుతోంది. ఎవరు ఈపుస్తకాన్ని దొంగలిస్తున్నారో, ఎందుకు దొంగిలిస్తున్నారో లైబ్రేరీ వారికి గాని, పోలీసులకు గాని అంతుపట్టడం లేదు. థామస్‌పెయిన్ చనిపోయి అరవై సంవత్సరాలయింది. థామస్ చనిపోయేనాటికి 70 ఏళ్లు. థామస్ జీవిత చరిత్రను క్లుప్తంగా న్యూస్ పేపర్‌లో రాసారు.

నాకు చెమటలు పడుతున్నాయి. లెస్లీ నావంక చూసి "డాక్టర్! యూనీడ్ హెల్ప్" అని కుర్చీ తెచ్చి కూర్చోపెట్టింది. వార్డులో ఉన్న ఫ్రిజ్ నుండి కోక్ తెచ్చి నాచేత తాగించింది. తేరుకున్న తరువాత రాత్రి టామ్ తెచ్చిన పుస్తకం, పేపరులో రాసిన పుస్తకం ఒకటే అని చెప్పాను. థామస్ పెయిన్ చనిపోయిన తరువాత ఎవరికో ఒకరికి అతని బర్త్‌డే నాడు కన్పిస్తున్నాడని, దెయ్యమని చూసిన వాళ్లు పోల్చుకోలేకపోతున్నారని, జాగ్రత్తగా చూస్తే టామ్‌కు కాళ్లు లేవని తెలుస్తుందని, దెయ్యంగా గాలిలో తేలిపోతూ తన పుట్టిన రోజున తను రాసిన పుస్తకం కొత్తగా బెడ్‌ఫర్డు వచ్చిన వారికి ఇస్తాడని గత సంవత్సరం పేపర్‌లో పడిన వార్త గురించి లెస్లీ చెప్పింది.

సిమెటరీ ప్రక్కన ఉన్న ఇంటికి అద్దె ఎందుకు తక్కువో ఇప్పుడు అర్థమయింది.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# గీతాభవనం

**- కొమరవోలు సరోజ**

అది జనవరి నెల మంగళవారం ఉదయం పదిగంటల సమయం. అవుట్‌సైడ్ టెంపరేచర్ మైనస్ వన్ వున్నది. గాలి గట్టిగా తన ప్రతాపాన్ని చూపించి నప్పుడల్లా మరింత చలి వేస్తోంది. పెదవులు ఫ్రీజవుతున్నాయి. గ్లౌజ్ వేసుకున్నాకూడా చేతులూ అదే పరిస్థితిలో వున్నాయి. బస్సు దిగి మెల్లిగా నడుస్తూ డాలీ గార్డెన్ స్ట్రీట్ లో కొద్దిగా లోపలికి వున్న నాలుగంతస్తులంటే కేవలం నాలుగంతస్థులు మాత్రమే వున్న అపార్ట్‌మెంట్ బిల్డింగ్ లోపలికి వెళ్ళింది నీలవేణి. నీలవేణి పేరుకు తగినట్లుగానే నల్లని పెద్దజడ వేసుకుంటుంది. ఆకురులకు పోషణ చెయ్యటం విసుగ్గా అనిపించి ఆమధ్య కొంత కత్తిరించి కేన్సర్ సొసైటీ వాళ్ళకు డొనేట్ చేసింది. జుట్టుతో విగ్స్ తయారు చేసి కీమో థెరపీ తరువాత కావాలనుకున్న పేషెంట్లకిస్తారట. "స్థాన భ్రష్టే నశోభంతి, కేశాః" అనే విషయాన్ని గుర్తుతెచ్చుకుని ఇట్లా చేస్తుంటుందామె. అయినా అదేమిటో కానీ నాలుగు నెలలు తిరక్కముందే నల్లత్రాచులాంటి జడ సిద్ధం. తన వింటర్ కోటూ, గ్లౌజూ తీసి అక్కడే వున్న కోటు హేంగర్ కి తగిలించి, వాషరూమ్ కెళ్ళి ..... చెదరిన జుట్టును సరిగ్గా దువ్వుకుని, ముఖానికి పౌడర్ రాసుకుని, చీరెకు మ్యాచింగ్ లిప్ స్టిక్ వేసుకుంది. తరువాత ఆఫీస్ రూమ్‌లోకి వెళ్ళి కంప్యూటర్లో తనపేరు ఎంటర్ చేసింది. కిచెన్ లోకి వెళ్ళి కాఫీ మేకర్లో రెడిగా వున్న కాఫీని ఫోమ్ కప్పులో పోసుకుని, పాలూ పంచదారా వేసుకుని ఒక చేత్తో కాఫీ, మరొక చేత్తో తన తెల్లని హేండ్ బ్యాగు పట్టుకుని మెట్లెక్కి, రెండవ అంతస్తుకి వెళ్ళింది. అక్కడ రెండో నంబరు అపార్ట్‌మెంట్ తలుపు మీద చిన్నగా తట్టి, తలుపు తెరుచుకుని లోపలికి వెళ్ళింది. అక్కడ నీలం రంగు రెక్లెయినర్ సోఫామీద కాళ్ళు చాపుకుని, కళ్ళు మూసుకుని నిర్వికల్ప సమాధిలో వున్నట్లుగా కూర్చుని వుంది ఒకామె. ఆమె కట్టూ బొట్టూ అన్నీ తెలుగు తనానికి ప్రతిరూపంగా వున్నాయి. "అమ్మా కాఫీ" రెండుసార్లు పిలిచింది నీలవేణి. ఆమె ఒక్క సారి ఉలిక్కిపడి కళ్ళు తెరిచి ఎదురుగా కనబడిన నీలవేణిని నవ్వు ముఖంతో పలకరించి........ కాఫీ అందుకుని, నీలను కూర్చోమన్నట్లు చేత్తోనే కుర్చీ చూపించింది. నీల కుర్చీలో కూర్చుని మొదట పేపరు చదివి స్థానిక వార్తలూ, సేల్ మొదలైనవి చదివి వినిపించింది. తరువాత ఇంటర్‌నెట్ ఆన్ చేసి, ఆంధ్రా, తమిళనాడూ, శ్రీలంకా మొదలైన చోట్ల వచ్చిన దురదృష్ట సంఘటనైన "సునామీ" గురించీ, ప్రజలు ఇస్తున్న విరాళాల గురించి చెప్పింది. "నీలమ్మా, క్రిందటి మంగళవారం చదివిన జ్ఞానవాసిష్టం లోని కథ మరొక్కసారి వినిపించి తరవాత గీతా మకరందం మొదలు పెట్టమ్మా" చెప్పిందామె.

జ్ఞానవాసిష్టము లోని ఉత్పత్తి ప్రకరణములోని లీలోపాఖ్యానము పేజ్ నంబర్ ఎనభై ఎనిమిది. వసిష్ట మహాముని శ్రీరామచంద్రునికి చెప్పుచున్నాడు, సర్వ సృష్టికిని మూలకారణము మనస్సే. ఈవిషయం ధృఢపడుట కోసం లీలోపాఖ్యానం చెపుతూ ఈ భూలోకంలో క్షత్రియ కులానికెల్లా కమలములాంటి వాడైన పద్మడను రాజుండేవాడు. అతడు బహు సంతానవంతుడూ, వివేకవంతుడూ. ఆయన భార్య లీల. మహా పతివ్రత. భర్త భయపడితే తానూ భయపడేది. అతను సంతోషించితే తానూ సంతోషించేది. అటువంటి ఆమెకు ఒక రోజు ఈరకంగా సంకల్పం కల్గింది. ఈ ప్రభువు నా ప్రాణాలకంటె ప్రియుడు. ఈతడు యవ్వనముతోనే జరామరణములు లేకుండా సర్వకాలములందు వుండుటకు ఉపాయమేమి? నాభర్తతో ఇదే విధంగా అనేక యుగములు నేనెట్లు సుఖించగలను అని... ఈ విషయమును గూర్చి జ్ఞానవృద్ధులనూ, తపోవృద్ధులనూ అనగా జ్ఞానతపో విద్యలందు అధికులగు బ్రాహ్మణులను రప్పించి పూజించి, నమస్కరించి ఈ విధముగా ప్రశ్నించింది. ఓ బ్రాహ్మణ శ్రేష్ఠులారా! మనుష్యులకు జరామరణములు ఏ ఉపాయముచేత నశించును? అని పలుమార్లు సాదరముగా ప్రశ్నించినది. అంతట ఆ బ్రాహ్మణులు ఈ విధముగా చెప్పిరి.

"ఓదేవీ లీలా! తపస్సు, వ్రతములూ, నియమాలూ అనువాని వలన ఏది కావలసిననూ సంపాదించు కొనవచ్చును కానీ జరా మరణములు తప్పించు కొనుట మాత్రము సంభవము కాదు" అని బ్రాహ్మణులు చెప్పగానే, తన భర్త ఎప్పటికైననూ మృతి చెంద వలసినవాడే తనకునూ భర్తృ వియోగము ఎప్పటికైననూ కలుగ వలసినదే అనే విచారము చేతా, భయముచేతా బుద్ధి బలము చేత ఒక విధముగా ఊహించి నిర్ణయించెను.

దైవ యోగమువలన నాకు భర్తకంటే ముందు మరణము వచ్చినచో ఎట్టి దుఃఖములు లేక సుఖముగా ఉండగలను. అట్లుకాక వేయి సంవత్సరములు బ్రతికిననూ నాభర్త నాకంటే ముందుగా మృతి నొందెనేని, అప్పుడు అతని జీవుడు ఇంటినుండి వెడలకుండ ఉపాయమును ఆచరింప వలయును. అట్టి ఉపాయము చేసితినేని ఆ జీవుడు అంతఃపురమున సంచరించుచూ నన్ను చూచుచుండును. ఈ రకముగా జరిగినచో నేను అతనిని చూడలేక పోయిననూ అతను నన్ను చూచుచున్నాడు కదా అని తృప్తి చెంది సుఖముగ నుందును. కావున ఈ దినము నుండియే నాఅభీష్ట సిద్ధికై జ్ఞాన రూపిణియగు సరస్వతీదేవిని జప ఉపవాస నియమముల చేత ఆరాధించెదను అని

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

నిశ్చయించి ఆలీలాదేవి భర్తతో చెప్పకుండగనే శాస్త్రానుసారముగా సరస్వతీదేవిని గూర్చి ఘోరమైన తపస్సు ఆచరించెను. మూడు దినములకు ఒక మారు భోజనము చేయుచూ ప్రతిదినమునూ స్నానములూ, దానములూ, యధాశక్తిని విద్వాంసులకు దానములు చేయుచూ, జపములూ తపస్సు అనువానితో అధికమైన పట్టుదల గలదియై, తన శరీరము ఎంత సుకుమార మైన దైననూ లెక్క పెట్టక కష్టములను సహించునదియూ, దైవభక్తి కలదియూ, సర్వ విధములగు సదాచారము లాచరించునది అయి తపస్సు చేసెను.

"సరే ఇంతటితో ఆపి భగవద్గీత మొదలు పెట్టమ్మా మళ్ళీ నీ టైమైపోతుందిగా!" చెప్పిందామె.

గీతామకరందం, రెండవ అధ్యాయం.

వాసాంసి జీర్ణాని యధా విహాయ

నవాని గృహ్ణాతి నరోపరాణి

తథా శరీరాణీ విహాయ జీర్ణా

న్యాని సం యాతి నవాని దేహీ.

చినిగిపోయిన పాత బట్టలను మనుజుడు ఏవిధంగా విడిచి కొత్త బట్టలను ధరించు చున్నాడో, అటులనే దేహియగు ఆత్మయు, శిధిలములైన పాత శరీరములను వదిలి ఇతరములగు క్రొత్త శరీరములను ధరించుచున్నాడు.

"నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః

నచైనం క్లేదయన్త్యాపో నశోషయతి మారుతః"

ఈ ఆత్మను ఆయుధము లెవ్వియూ ఛేదింపజాలవు. నీరు తడుప జాలదు, గాలి ఎండింప జాలదు.

"అమ్మా మరి నేవెళ్ళొస్తా! వచ్చే మంగళవారం చూస్తా అప్పుడు రామకృష్ణ పరమహంస గురించి చదివి చెబుతాను."

"భాగవతంలో గజేంద్ర మోక్షంకూడా కాస్త చదువమ్మా"

నీలవేణికి నాలుగు ఎమ్మే డిగ్రీలున్నాయి. తెలుగు, ఇంగ్లీషు, హిస్టరీ, ఫిలాసఫీ. ఆమె నాలుగేళ్ళ క్రితం కెనడా వచ్చింది. పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం లేదు. తన తల్లి జీవితాన్ని చర్విత చర్వణం చేసుకుంటూ తను మగవాళ్ళకు సాధ్యమైనంత దూరంలో వుండ గలగటం ఆచరణలో పెట్టింది. ఇప్పుడు ఆమె వయస్సు ఒకటి తక్కువ నలభై. ఆమెకు పెద్ద పెద్ద ఆశలూ ఆశయాలు ఏమీ లేవు. హైస్కూల్ లో ఇంగ్లీషు టీచర్‌గా పని చేస్తుంది. హైస్కూల్లో ఆ పిల్లలకు టీచ్ చెయ్యటం ఆమెకు చాలా స్ట్రెస్ గా వుండటం వల్ల తీరిక వేళల్లోనూ, శలవు లప్పుడూను ఆధ్యాత్మిక విషయాలు చదవడం, ఉత్సాహం వున్నవాళ్ళకి చదివి చెప్పటం చేస్తుంటుంది. సుమారు సంవత్సరం క్రిందట గీతా భవన్ ఓల్డేజ్ హోమ్ మేనేజరు చేసిన ఎడ్వర్టైజ్‌మెంట్ చూసి అక్కడి వృద్ధులకు రామాయణ భాగవతాలూ, భారతం, భగవద్గీత ఏదికావాలంటే అది తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ చెప్పడానికి వాలెంటీర్‌గా వచ్చింది. అందులో ఆమెకు చాలా తృప్తి కల్గుతోంది.

గీతా భవనం యజమానురాలు తెలుగావిడ ఆవిడ పేరు గోమతి. ఆమె వయసు అరవై పైచిలుకే. కానీ పాతికేళ్ళ వాళ్ళకంటే కూడా చురుగ్గా వుంటుంది. ఆమెకి పెంపుడు తల్లిచ్చిన ఆస్తిపాస్తులు యావత్తూ కలిసి నాలుగు కోట్ల రూపాయలుంటుంది. అందువల్ల ఆమె తన పెంపుడు తల్లి పేరుతో తెలుగు వారికోసం వృద్ధసేవా గృహం ప్రారంభించింది. నెమ్మది నెమ్మదిగా ఆ గృహంలో భాషా మత బేధాలు లేకుండా దైవ చింతనలో గడిపే వాళ్ళు కొందరూ, పిల్లలతో అనుకూలం లేని వారు మరికొందరూ, వృద్ధాప్యంలో తమర్ని ఎవరూ పట్టించు కోవటంలేదని దిగులుతో వున్న ఇంకా కొందరూ, ఒక ఆరుగురు తెల్లవారూ వున్నారు. ఒక్కొక్కరికి ఒక్కొక్క అపార్ట్‌మెంట్. అందులో ఒక ప్రక్కగా టీ.వి., కంప్యూటరూ, సోఫాసెట్, చిన్న కిచెన్, డైనింగ్ టేబిల్, అటూ ఇటూ కుండీలలో మల్లె మొక్కలూ, అరటి, మందార మొక్క, అక్కడే ఒక చిన్న మైక్రోవేవ్ వున్నాయి. ఒక బెడ్ రూమ్ ఎటాచ్‌డ్ బాత్ అన్నీ వసతిగా వున్నాయి. గోమతి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రతి అపార్ట్ మెంట్‌కీ డాక్టర్ రౌండ్స్‌కి వెళ్ళినట్లు స్వయంగా వెళ్ళి పలకరించి మంచి చెడ్డలు కనుక్కుని వారికి ఇంకా ఏమైనా సదుపాయాలు కావాలంటే వెంటనే చెయ్యమని మేనేజరుకి చెప్పి వెళుతుంది. నీలవేణి పంక్చువాలిటీ, సిన్సియారిటీ పెద్దలపట్ల గౌరవభావం గోమతి కెంతగానో నచ్చాయి. గోమతి ఇష్టమైతే ఆమెకోసం ఏదైనా వేకెన్సీ సృష్టించి ఉద్యోగం ఇవ్వగలనని కూడా చెప్పింది. కానీ గోమతి ఇచ్చిన ఆఫర్ తీసుకోవాలని లేదు నీలవేణికి.

నీలవేణి తను ప్రతి మంగళవారం చూసే వారందర్నీ చూడటం, కొందరికి రామాయణం డివిడి ఆన్ చేసి చూపించటం, మరొకరికి మహాభారతం, ఇంకో ఆవిడకు హిందీ సినిమా, తరవాత ఒక తెలుగామెకు "నిన్ను నీవు తెలుసుకో" అనే రమణమహర్షి భాష్యం చదివి వివరించింది. రోజున ఆమె చివరగా చూడవలసిన వ్యక్తి ఒక అరవ తెలుగావిడ. ఆమెకు అంతకు క్రిందటి వారం "దేవ రాగం" అనే అరవ సినిమా లైబ్రరీ నుండి తెచ్చి చూపించింది. ఈరోజు ఆ సినిమా గురించి డిస్కస్ చేయాలను కున్నారు వాళ్ళిద్దరూ ఆ సంగతే ఆలోచించుకుంటూ మృదువుగా తలుపు తట్టింది. "యారది! నీలవేణమ్మా దానే రండా రండా" అంది అరవ యాసతో. నవ్వుకుంటూ లోపలికి వెళ్ళి కూర్చుంది నీలవేణి. "మామీ! చెప్పండి మీ అభిప్రాయం" మామీ చెప్పటం మొదలు పెట్టింది. సినిమాలు ఈమాదిరి అంతా ఎత్తితే ఇంక మీదట ఎవురమ్మా పెద్దోళ్ళ మాటవిని

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**
***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

పెళ్ళి చేసుకుంటరు? అంటే పెద్దోళ్ళు చేసిన పెళ్ళి మంచిగ లేదనే చూపినారు."

"ఏమో మామీ నాకు చాలా బాగా అనిపించింది. ఒక ప్రక్క సంస్కృతీ సంప్రదాయాలకు ప్రాముఖ్యత నిస్తూ, రెండవ ప్రక్క ఎంతో ఆధునికంగా చూపించారు. నాకర్థ మైందేమంటే పెద్దలు పిల్లల సుఖ సంతోషాల కోసం వాళ్ళు మంచి అనుకున్న పనిని మూర్ఖంగా చేసినా, అందులో హీరోలాగా ప్రవర్తించాలని నేనను కుంటున్నాను. అందులో నాకు నచ్చని దేమిటంటే మామీ పాపం ఆహీరోయిన్‌కి ఆరకంగా అంత దారుణంగా బొట్టు చెరపటం, తాళి త్రెంపటం, తెల్లచీర కట్టటం చాలా ఘోరం" "అ.... అదేమో వాస్తవందా ..... మరీ ఎక్కువ చూపించినారు చూమ్మా తెల్లచీర కట్టుకున్న మాదిరి చూపి వుండవచ్చు....... మీరు చెప్పింది నేను కూడా తల్చుకుని దా వుంటిని. నాకూ నిండ కష్ట మనిపించినాది. ఇండియాలో కూడా ఈ రోజుల్లో మరీ అంత ఇదిగా ఎవ్వరూ చేయటంలేదు. ఆమాదిరి చేయటానికి ఎవ్వరొప్పు కుంటరీ దినాల్లో....."

"సరే మరి నే వెళ్ళొస్తాను మామీ! మరి వచ్చేవారం మీకు ఏం సినిమా కావాలి?" అడిగింది నీలవేణి. "తిల్లానా మోహనాంబాళ్" తీసుకువస్తురా? అది నాకు నిండ ఇష్టం" చెప్పింది మామి. "అట్లాగే" నని చెప్పి తను వెళ్ళడానికి బయలు దేరింది నీలవేణి.

ఎవరికికోసం ఆగని కాలం ఎవరికి కష్టం కల్గినా, నష్టం కల్గినా సుఖంగా వున్నా, బాధలతో సతమత మవుతున్నా నిర్విరామంగా తనపని ఎటువంటి లోపం లేకుండా చేసుకుపోతూ వుంటుంది, అలాగే నీలవేణి వంటరి జీవితంలో కూడా ఆమె మానసిక సంఘర్షణలతో సంబంధం లేకుండా ఐదు నెలలు గడిచాయి. ఆరోజు మెయిల్లోఆమె పెంపుడు తల్లి చిలకలూరి పేటనుండి వ్రాసిన ఉత్తరంలోని సారాంశం సాధ్యమైనంత త్వరలో నీలవేణి బయలుదేరి రమ్మని, తనకు సుస్తీగావుందనీ. నీలవేణి టికెట్ బుక్ చేసుకుని..... ప్రయాణానికి సిద్ధమవు తుండగా వచ్చిన ఫోన్ కాల్ హృదయాన్ని ముక్కలు చేసింది. ఒకటి, అది ఆమెను కంటికి రెప్పలా పెంచిన తల్లి మరణం. రెండవది తెగిన పేగును తిరిగి కలపటానికి ప్రయత్నించేది. అది ఆమెకు జన్మనిచ్చిన తండ్రి ఆ ఊళ్ళోనే వున్నాడని, తను ఏమ్రాత్రం ఆలస్యం చేయకుండా బయలుదేరాలనీ.

అంత హడావుడిలోనూ గబగబా పరుగులు తీస్తున్నట్లు గీతా భవనానికి వెళ్ళి... అందరికీ స్వయంగా చెప్పాలని తహతహలాడుతూ బస్సెక్కింది.

"అమ్మా, మామీ, అందరికీ నమస్కారం. నేనిప్పుడు ఇండియా వెళ్తున్నది ఒక ముఖ్యమైన పని మీద. అదేమంటే నేనెంతో కాలంగా ఎదురు చూస్తున్న నాతండ్రిని కల్సుకో బోతున్నాను. నేనెన్నడూ మీరు అడిగినా నా గురించి ఎక్కువ చెప్పలేక పోయాను. అందుకు కారణం నాకు నాతండ్రెవరో తెలియదు. మా అమ్మ నన్నూ మా చెల్లినీ పెంచలేక ఎడాప్షన్ ఏజన్సీకి యిచ్చింది. తరువాత పిల్లలులేని వృద్ధ దంపతులు మమ్మల్ని ఎడాప్ట్ చేసుకున్నారు. చెల్లి సినిమా పిచ్చి పట్టి ఇంటినుంచి పారిపోయింది. ఎంత వెడికినా లాభంలేకపోయింది. ఆదిగుల్తో మా పెంపుడు తండ్రి చనిపోయాడు. ఆతల్లికూడా ఇప్పుడు వెళ్ళిపోయింది. నా పదిహేనేళ్ళప్పుడు మా పెంపుడు తల్లి నాకన్నతల్లినీ హాఫ్ బ్రదర్స్ నీ చూపించింది. అంటే నాకన్నతల్లి ఇంకెవర్నో పెళ్ళి చేసుకున్న తరువాత వాళ్ళు పుట్టారన్నమాట.

ఇప్పుడు నేను నాకు జన్మనిచ్చిన తండ్రినీ, అక్కడి హాఫ్ బ్రదర్స్ నీ, సిస్టర్స్‌నీ కల్సుకోబోతున్నాను. మానాన్న అలా ఎందుకు చేశాడో నేను తెల్సుకోవాలి. లేకపోతే ఒక్క నైట్ ఎంజాయ్‌మెంటా? అని. అందరూ ఆశ్చర్యంగా "మనదేశాల్లో ఒకే తండ్రి, వేరువేరు తల్లులు సహజం, ఈవెన్ యిక్కడ కూడా కానీ ఒకే తల్లీ, వేరే వేరే తండ్రులూ ఆశ్చర్యంగా వుంది" అన్నారు. "అవును, అందుకే నేనింతకాలం మీకెవ్వరికీ చెప్పలేదు" చెప్పింది నీలవేణి. అక్కడ వుండేది అందరూ స్త్రీలే..... ఇంచుమించుగా నీలవేణిని ఎరిగినవాళ్ళే. అందరూ బిల్డింగ్ క్రింద వరకు వచ్చారు. కొందరు కర్ర పట్టుకుని నడిచేవారూ, ఇంకా కొందరు వీల్ చెయిర్ వారూ, మొత్తం మీద అందరూ నీలవేణికి హగ్స్ యిచ్చి, కండోలెన్స్ చెప్పి వీడ్కోలిచ్చారు. ఇండియాలో పరిస్థితులను బట్టి తను మళ్ళీ తిరిగి కెనడాకు రావటమో, రాకపోవటమో జరుగుతుందనీ తిరిగి వస్తే మటుకు తప్పనిసరిగా మళ్ళీ గీతాభవనానికి వస్తాననీ చెప్పింది. ఇంతలో లాండ్ లేడీ గోమతి కూడా వచ్చి ఎర్రగులాబీల గుత్తి యిచ్చి ...... గాఢంగా నీలను కౌగలించుకుని, తన సంతాపాన్ని వెలిబుచ్చి .... "మిలియన్ థ్యాంక్స్" అని చెప్పి .... మీ పన్లు కాగానే తిరిగి యిక్కడికి రండి, మీకోసం చూడండి ఎన్నికళ్ళు ఎదురు చూస్తుంటాయో అంటూ గుండ్రంగా వలయంలా నుంచున్న వాళ్ళందర్నీ చూపించింది. అందరి కళ్ళూ నీళ్ళతో నిండాయి. రకరకాల భావాలతో నిండిన నీలవేణి కూడా కన్నీళ్ళు పెట్టకుండా వుండలేకపోయింది. "ఈవేళ నామాట కాదనకు నీలవేణీ ... రా. కారెక్కు, మీ ఇంటికి వెళ్ళి సామాన్లు తీసుకుని ఎయిర్ పోర్ట్‌కి వెళ్దాం అన్న గోమతి మాటలను త్రోసి పుచ్చలేక పోయింది నీలవేణి. కారు కనుచూపు మేరకెళ్ళే వరకూ ... అటే చూస్తూ.... బై చెప్పి, ఆత్మీయులను దూరం చేసుకున్న అనుభూతితో, బరువైన గుండెలతో అందరూ ఎవరి అపార్ట్‌మెంట్లకు వాళ్ళెళ్ళి పోయారు. అప్పుడే ఒక్క క్షణం గీతాభవనంలో లైట్లు - ఆరిపోయి మళ్ళీ వెలిగాయి.

## ఉగాది

వ్యయమందురు నిన్నందరు
అయినను మానరు కార్యము
ఆదా ఉండిననేగదా
వ్యయమనునది సంభవంబు,
వ్యయనామ్నీ, శుభ ఉగాది
స్వాగతమమ్మా.
మనమున్నది ఈమెరకాపై
ఆర్థిక చక్రాలరథము మోయుదువు
నీవు అతి చతురతతో,
నీ భుజస్కంధంబులు పాపం
కాయలు కాచినవా ఏమో
పూయుదునా చందన లేపననము
ఒకింత శమింపుమమ్మ
అలసితివేమో.
నీపాలనమున అమ్మా,
ఏరాశిని చూతమన్న
ఆదా మించిన వ్యయమే
కనిపించును ఫలితాలలో,
అప్పిచ్చువాడు, వైద్యుడు
అను నానుడి శతక కర్త
మదిలో నిన్నే తలంచి
కల్పించెను ముదమారగ
ముద్దరాల, సార్థకనామ్నీ.
నీ నామము ఏదైనను సమన్వయము
చేయు మేధ నాదౌను గదే,
వ్యయమను పదమునకు ముందు
అ అను వర్ణమును చేర్చి చూడగ
అచ్చెరువొందుదువు నీవు,
అవ్యయివై మమ్ము మిగుల
కాంచవె తల్లీ.

-- Radhika Sastry

---

# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone: (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ (Month/Year) To__________ (Month/Year) (New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________

ADDRESS: __________ Number Street Apt#
__________ City State/Zip code

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

---

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

---


## Vita-Lea®
The World's Best
Multivitamin-Mineral

Nutriferon® A powerful breakthrough in immune system science. The ONLY dietary supplement in the US created by the discoverer of interferon that naturally increases the production of interferon in the body.

www.shaklee.net/personalized
Call: 1-800-207-7063
E-mail: A1physique@yahoo.com

# ఈ-మెయిలోపాఖ్యానం

-- వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

(డిశంబర్ 17, 2005 న కాలిఫోర్నియా రాష్ట్ర రాజధాని శాక్రమెంటో నగరంలో జరిగిన మొట్టమొదటికాలిఫోర్నియా తెలుగు సాహితీ సదస్సులో చదివిన అమెరికాలక్షేపం కథ)

ఈ రోజుల్లో ప్రపంచంలో ఎక్కడ చూసినా, విన్నా, కమ్యూనికేషనూ, కనెక్టివిటీ, మొదలైన డైలాగులే. పైగా ఈ సెల్ ఫోన్ లాటి వస్తువులు వచ్చాక ఎక్కడా దాక్కోడానికి వీల్లేకుండా పోతోంది. ప్రాచీన కాలంలో కేవలం ఎదురుగుండా మనిషి కనపడినప్పుడు మాత్రమే "హలో, కులాసా, నీ మొలకి కట్టుకున్న ఆకులు రాలి పోతున్నాయి. జాగ్రత్త సుశీ," అంటూ, అనుకుంటూ మాట్లాడుకునే రోజుల్లో ఆ మాత్రం చిన్న సైజు కమ్యూనికేషన్‌కే విసుగెత్తి మన పూర్వీకులు అడవులికి పారిపోయి సైలెంట్‌గా తపస్సు చేసుకునే వారు. నిజానికి ఈ-కనెక్టివిటీ బాధ భరించ లేక హిమాలయాలకో, కాకులుదూరని కీకారణ్యాలకో పారిపోవలసిన యుగం ఇదే అని నా అభిప్రాయం. ఈ కమ్యూనికేషన్ యంత్రాలలో మనం కోరితెచ్చిపెట్టుకున్న రోజు వారీ భారీ చిటుకుని అందరూ ఈ - మైల్ అంటూ అందలం ఎక్కిస్తున్నా, దాన్ని పవిత్ర తెలుగు వాళ్ళు (ఈ-దుష్ట సమాసానికి మన్నించాలి) ఈ-రోగం అనీ అనాలనీ నా ప్రతిపాదన.

మా చిన్నప్పుడు మైల్ అంటే మెడ్రాసు లేదా హౌరా మైలు అనే లెఖ్ఖ. మామూలుగా గాంధీ గారి జనతా బండిలో అందరూ ఎక్కితే, జన్మలో ఒక సారైనా మైలు బండి ఎక్కిన వాళ్ళు కాలరెత్తుకుని తిరిగే వారు. మా అన్నయ్య ఫ్రెండు ఒకతను, పేరు "రాస్" అని జ్ఞాపకం, ఒక సారి పరీక్షలు రాయడానికి మెడ్రాసు వెడదామని సామర్లకోట సేషన్ వెళ్ళి, (మాది కాకినాడ. మా ఊరు మైన్ లైనులో లేదు కాబట్టి అక్కడికి ఎనిమిది మైళ్ళలో మైన్ లైనులో ఉన్న సామర్లకోట బస్సులోనో, కనెక్టింగ్ రైలులోనో ఝుక్, ఝుక్ అంటూ వెళ్ళేవాళ్ళం.) "ఏమోయ్, మైల్ వచ్చిందా?" అని ఎర్ర చొక్కా, ఖాకీ నిక్కరూ వేసుకున్న పోర్టరు మహాశయుణ్ణి అడిగాడు. " అదిగో సార్, మొదటి నెంబరు ప్లాట్‌ఫార్మ్ మీదే ఉంది" అనగానే రాసు గారు అర్జంటుగా అది ఎక్కేసి కలకత్తా వెళ్లిపోయాడు. "నువ్వు వెళ్ళవలసినది మెడ్రాసు కదా" అని ఎవరో అడిగితే " ఏదైతేనేం, మొత్తానికి మైల్ ఎక్కాను కదా" అని ఆ- నందంగా సమాధానం చెప్పాడు రాసు. "మరి పరీక్షల మాటో" అని అడిగితే, "వెధవ పరీక్షలు మార్చికీ, సెప్టెంబర్‌కీ వస్తూనే ఉంటాయిగా, అప్పుడు మళ్ళీ మైల్ ఎక్కవచ్చునోచ్" అని ఆనందించాడు రాసు ప్రభువు.

ఈ నాటి ఈ మైల్ మగాడికి పెళ్ళి లాటిది. అంటే పెళ్ళాం లేకుండా బతకలేం, పెళ్ళాం ఉంటే అంతకన్నా బతకలేక, నేను ఇవాళ మీ కాలిఫోర్నియా పారిపోయి వచ్చినట్టు, వీలైనప్పుడల్లా దూరంగా పారిపోతూ ఉంటాం. ఈ ఈ మైలు రోగం పదేళ్ల క్రితం నాకు అంటుకుంది. మొదట్లో ఈ మైలు లాగ్ ఇన్ చేసి చూడడం నేర్చుకోడానికి ఆరు నెలలూ, నా అంతట నేనే మరొకడికి ఈ-మైలు పంపించడం నేర్చుకోవడానికి మరొక ఆరు నెలలు పట్టింది. అతి త్వరలోనే అది వ్యసనంగా మారిపోయింది. నేను ఎడా, పెడా ఈ మైల్స్ పంపించడం మొదలు పెట్టిన దగ్గరనుంచీ, అంతవరకూ గాఢమిత్రులుగా ఉన్నవాళ్ళందరూ గూఢ శత్రువులుగా మారిపోయారు. అంతవరకూ హాయిగా, హుషారుగా ఉన్నప్పుడు ఫోన్లు చేసుకుంటూ కులాసాగా ఉండే నా జీవితంలో ఈ మైలు అనబడే రోగం నాకు సంపాదించి పెట్టిన మొదటి ఘన విజయం ఏమిటంటే నా అసలు మిత్రులెవరో, అలా నటించేవారెవరో తెలిసిపోయింది. అనగా, నేను పంపించే ఈ-మెయిల్ కి ఏదో రకంగా సమాధానం పంపించే వారంతా నాకు మిత్రులు. నేను ఎన్ని సార్లు ఈ మైల్ ఇచ్చినా ఏ విధంగానూ స్పందించని వారందరికీ నేనంటే స్నేహభావం లేదని అర్థం.

అసలు పుట్టిన ఊరూ, పేరూ మానేసి ఈ ఈ మైల్ కోసం కొత్త పేరు రాసుకోడం మరొక తమాషా. అందరికీ అర్థమయేలా ఈ మైల్ అడ్రెసులు రాసుకోడం కొంతమందికి ఇష్టమైతే, తన కవితా ప్రతిభని అంతా ఈ-మెయిల్ అడ్రెసు రాసుకోవడంలోనే చూపించే వాళ్ళు మరి కొంత మంది. ఉదాహరణకి చంపాగ్నేయుల అరివీర భయంకర పేరయ్య శాస్త్రి అనే ఆయనకి తన పూర్తి పేరు ఈ-మైల్ అడ్రస్‌లో ఉండాలని కోరిక ఉందనుకోండి. యాహూ, ఏఓఎల్ మరియు హాట్ మైల్ వాళ్ల కంప్యూటర్లు చంపాగ్నేయుల దాకా రాగానే పొగలు కక్కుతాయి. ఇదే మానవుడికి కవిత్వం పాలు ఉందనుకోండి. ఆయన ఎడ్రసు చంపగ్నె అనగా ఇంగ్లీషులో షాంపేన్ ఎట్ యాహూ.కాం అని అఘోరిస్తాడు. అటువంటి సొగసైన ఆడపేర్లు ఉన్న ఈ మైల్ మహా డేంజరస్. ఒకసారి నాకు ఐశ్వర్యా రాయ్ దగ్గర నుంచి ఈ మైల్ వస్తే ఆవిడ నా ఎడ్రసు తెలుసుకుని ఏమైనా డేటు మొదలైన ప్రైవేటు కారణాలకి మనకి ఇన్విటేషన్ పంపిస్తూ ఈ మెయిల్ ఇస్తోందేమో అనుకుని, కుతూహలం ఆపుకోలేక ఎవరూ చూడకుండా కాస్త సెంటు రాసుకుని, కుర్చీలో నిటారుగా కూర్చుని, ఆ మెయిల్ ఓపెన్ చేశాను. అంతే దెబ్బకి నా కంప్యూటర్ లో క్రిమి కీటకాదులు, అనగా వైరస్ ప్రవేశించి నానా


FATAFAT
connecting communities...
ఉగాది శుభాకాంక్షలు
Wishing you
ఉగాది శుభాకాంక్షలు
Health, Wealth, Prosperity and Happiness
To you n your loved ones....
HAPPY UGADI
http://www.fatafat.com
ITS FREE
Have a Query ? Don't worry
Use Fatafat QA
ITS FREE
ఫటాఫట్.కాం
E-Greetings
E-Invitations
Chourasta, Movies
Blogs
Hasthiyaan
Networks
Khulkebolo
community
Jobs
Classifieds
Matrimonial
Yellow Pages
Fatafat Special
Cricket
Astrology
Entertainment
ఫటాఫట్.కాం
Groups
Humour
Forums
Opinions
Today
News
Idol
Fatafat QA
Logon to http://www.fatafat.com and help us in
connecting communities...

గొడవా జరిగింది. ఆ సరికొత్త వైరస్ పేరు "సల్మాన్ ఖాన్" అనీ, అంబాజీ పేటలో ఒక హైస్కూలు కుర్రాడు సరదాగా తయారు చేశాడనీ తరవాత నోర్టన్ ఏంటి-వైరస్ వారు నాకు తెలియ పరిచారు. అప్పటినుంచీ సొగసైన ఆడవాళ్ళ పేరుతో ఈ మైల్ వస్తే ఠకీమనీ డిలీట్ చేసి పారేస్తాను. అందుకే మా ఆవిడ అసలు పేరు సొగసైనదే అయినా, ఈ మైల్ అడ్రెస్ మటుకు శూర్పణఖ అనీ, మా పిల్లలకి తాటకి, హిడింబి లాటి పేర్లు పెట్టాను. నా స్వంత పేరుకు ఢోకా లేదనుకోండి. ఎందుకంటే చాలా మంది నన్ను రాహూ, రాగూ స్పగేటీ సాస్ లాటి అమెరికన్ పేర్లతోనే పిలుస్తారు కదా. అయినా మగాడి పేరుకి సొగసు ఏమిటీ, నా పిండాకూడు.

మీ మాట నాకు తెలియదు కానీ, అదిగో ఆ విధంగా సదరు ఐశ్వర్యా రాయ్ గారితో పరిచయం అయినప్పటినుంచీ నా మటుకు నాకు ఈ మైల్ ఓపెన్ చెయ్యాలంటే ముందు ఆంజనేయ దండకం చదువుకోవలసిందే, కన్నాంబ, అంజలీ దేవి కాలం నాటి టెలిగ్రాం టైపులో. మీకు జ్ఞాపకం ఉండే ఉంటుంది. పూర్వం రోజుల్లో మామూలు ఉత్తరాల మాట ఎలా ఉన్నా, టెలిగ్రాం వచ్చిందంటే అంటే హడిలి చచ్చిపోయేవారు అందరూ. "టెలిగ్రాం సార్" అని పోస్టు బంట్రోతు వీధి గేటు దగ్గర అరవగానే మన బంధువులలో బాల్చీ తన్నేసే వాళ్ళు ఎవరున్నారా అని అర్జంటుగా ఆలోచించుకునే వారు చాలా మంది. అప్పుడప్పుడు "అవర్ డాటర్ అనగా యువర్ వైఫ్ డెలివెర్డ్ బేబీ గర్ల్. ఆల్ సేఫ్. స్టార్ట్ సేవింగ్ ఫర్ డౌరీ" అని పది మైళ్ళ దూరంలో పెద్దాపురంలో ఉన్న మామగారి దగ్గర నుంచి కాకినాడలో ఉన్న అల్లుడు గారికి టెలిగ్రాములు రావడం కూడా జరిగేవి. ఆ రోజుల్లో ఆడవాళ్లు పురుటికి పుట్టింటికి వెళ్ళేవారు. ఈ రోజుల్లో, అత్తా, మామలే అమ్మాయి పురిటికి అమెరికా దాకా వస్తున్నారు.

ఏమైతేనేం, ఆ రోజుల్లో టెలిగ్రాం అంటే ఎంత హడిలి పోయేవారో ఈ రోజుల్లో, నా కంప్యూటర్ లో రోజూ వచ్చి చచ్చే ఈ మెయిల్ చూడ్డానికి అంతకంటే ఎక్కువ భయపడి చస్తున్నాను. ఎందుకంటే అందులో బృహన్నల మార్కు మైల్స్ ఎన్ని ఉంటాయో అని.

మీకు తెలియదని కాదు గానీ, ఈ ఈ మైలులు మూడు రకాలు. మొదటి రకం మనకి వచ్చి చంపేవి. రెండోది మనం పంపించి అవతలి వాణ్ణి చావగొట్టేవి, మూడో రకం బృహన్నల మార్కు ఈ మైళ్ళు, అంటే పంపించే వెధవకి, మైలు అందుకునే బుద్ధిమంతులకీ ఏ కోశానా సంబధం లేకుండా మధ్యరకంగా ఉండేవి. వీటిని ఇంగ్లీషులో "స్పాం" లేదా "జంక్" మైల్స్ అంటారు. ఈ రకం ఈ మైల్స్ అనేక రంగాలలో విస్తరించి ఉంటాయి. ఉదాహరణకి, నాకు రోజుకి నాలుగు వందల ఈ మైల్స్ వస్తాయి. అందులో వంద మంది పైగా నాకు వయాగ్రా మాత్రలు అతి చవకగా అమ్మడానికి, మరొక వంద పైగా ఆ మాత్రలు అమ్ముటయే కాక, నా తలకాయ నుంచి, కాళ్ళవేళ్ల వరకూ ఉన్న శరీర భాగాలని మరింత పటిష్టంగా తీర్చి దిద్దడానికి చిట్కాలు పంపిస్తారు, బ్రహ్మాండమైన గ్రాఫిక్స్‌తో సహా. ఉడుకు రక్తంతో వయసులో ఉన్న యువతీ, యువకులకి ఎలాగూ అవసరం లేదు కాబట్టి వాళ్ళకి ఈ రకం చిట్కాలు ఎవరూ పంపించరు కదా. కాబట్టి నేను ఆ స్టేజి దాటిపోయిన వాణ్ణేమో అని ఈ "స్పాం" గాళ్ళకి ఎలా అనుమానం వచ్చిందో నాకు చస్తే అర్థం అవదు. ఒక సారి నాకు ఒళ్ళు మండి పోయి ఈ జంక్ మైలు వారిని తిడుతూ రాసిన ఘాటైన ఉత్తరం పొరపాటున చౌదరి గారికి వెళ్ళి పోయి, సదరు చౌదరీమణిగారి చేత అది చదవబడి, అపార్థం చేసుకోబడి, ఈ-చివాట్లు తిన్నాను. పైన ఉదహరించిన కుమారి ఐశ్వర్యా రాయ్ గారి ఈ మైల్ కూడా ఈ బృహన్నల మార్కు బాపతే. చస్తుంటే సంధి మంత్రం అన్నట్లు వీటన్నింటికీ మధ్యలో ఒకటో, రెండో ఈ-వైట్లు ఉంటాయి. దేవుడి గుడిలో డీలక్సు పూజ, డుంబూ పుట్టిన రోజు, ఆఖరికి ఆండాళమ్మ గారి ఆఖరి చూపుల దాకా ఈ-వైట్ లోనే పిలుపులు.

ఈ మైల్ లోనే ఒక పాత రకం ఆట కొత్తరకంగా ఆడుకుంటారు. దానిని "ఈ-బంతులాట" అంటారు. అంటే మీరు ఒక మైల్ ఇచ్చారనుకోండి. దానికి సుబ్బారావు థేంక్యూ అని జవాబిస్తాడు, దానికి మీరు థేంక్యూ సుబ్బారావూ, అంత తొందరగా జవాబిచ్చినందుకు నా ధన్యవాదాలు అని జవాబిస్తారు. దానికి మళ్ళీ థేంక్యూ బంతిని సుబ్బారావు మీకు విసురుతాడు. ఈ ఆట కనీసం ఒక రోజు పూర్తిగా - ఆడుకున్న సందర్భాలు నాకు తెలుసు. అదే యువతీ యువకులైతే ఐ లవ్యూ అనీ, ఐ లవ్యూ టూ అనీ రోజుకి ఇరవై నాలుగు గంటలూ ఆడుకుంటారు, పెళ్ళీ, పెటాకులూ అయేదాకా. ఆ తరవాత "సాయంత్రం వచ్చేటప్పుడు పాలు, బ్రెడ్డూ పట్టుకు రాకపోతే చంపేస్తాను" లేదా "మళ్ళీ వంకాయలు పట్టుకొచ్చావంటే చంపేస్తాను" లాటి ఆటలు ఆడుకుంటారు.

అలాటివే రోజూ వచ్చే గొలుసుకట్టు ఈ మైల్స్, అంటే చైన్ మైల్స్ అనమాట. మనకి వచ్చిన గొలుసు మైల్ మరొక పాతిక మందికి పంపిస్తే ఆరు రోజులలో అరవై వేల డాలర్లు శ్రీ వెంకటేశ్వర సాముల వారు, లేదా శ్రీ బిల్ గేట్సు మహాశయులు మనకి మనీ ఆర్డరు చేస్తారనీ, లేకపోతే మన బ్యాంకులో ఉన్న ముప్ఫై డాలర్లు కూడా లాగేసుకుంటారనీ ఒక మిత్రుడి దగ్గర నుంచి ఈ మైల్ రాగానే చాలా మందికి అది ఫర్వార్డ్ చేశాను. వారం తరవాత వేంకటేశ్వర స్వామి వారి ఫోన్ నెంబరూ, ఈ-మైలూ వెబ్‌లో ఎక్కడా దొరక్క, బిల్ గేట్స్‌గారి ఆఫీసుకి ఫోన్ చేశాను, "నా డబ్బులింకా రాలేదు. ఏమిటి సంగతీ, వారు బిజీగా

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

ఉన్నారా? " అని కుశలం అడుగుతూ. ఆ రోజు డాలర్ల మాట దేముడెరుగు, మళ్ళీ ఈ-చివాట్లూ, ఈ -తిట్లూ తిన్నాను బిల్ గారి - ఆఫీసు వారి చేతా, నా ఈ-మైల్ అందుకున్న వారి చేతా కూడా.

అంతే కాదు. ఎవరి మీదైనా సరదాగా కక్ష తీర్చుకోడానికి కొంత మంది ఈ మైల్ని ఆయుధంగా వాడుకుంటారు. ఉదాహరణకి పిల్లులూ, కుక్కలూ అంటే బొత్తిగా పడని ఫ్రెండు మీకు ఉన్నాడనుకోండి. అప్పుడు "నిన్న మా ఇంట్లో పిల్లి నాలుగు పిల్లలని పెట్టింది. ఆ ఆనందాన్ని మీరు కూడా మాతో పంచుకుంటారని ఆశిస్తూ ఈ మైల్ పంపిస్తున్నాను. కానీ మా పిల్లి లిల్లీ తాలూకు భర్త ఎవరో తెలియుట లేదు" అని ఒక మైల్ కొట్టారనుకోండి. ఆ మానవుడు చచ్చాడే. ఎందుకంటే, "కంగ్రాట్యులేషన్స్, మాకు కూడా చాలా - ఆనందముగా యున్నది" అని సమాధానం పంపించాడనుకోండి. వెంఠనే పిల్లి పిల్లల బర్త్ డే పార్టీ పెట్టేసి, ఆయనికి మన బ్రహ్మాస్త్రం, అనగా ఈ వైట్- పంపించేసి మళ్ళీ మనం ఆనందించవచ్చు. ఆ మానవుడు సమాధానం పంపించలేదనుకోండి. ఎక్కడైనా కనపడినప్పుడూ "ఏమోయ్, అంత శుభ వార్త పంపిస్తే బొత్తిగా రెస్పాన్స్ అయినా పంపించ లేదేం" అని సాధించ వచ్చును. నేను అంత సినిక్ని కాకపోయినా, నేనంటే పడని అసూయాగ్రస్తులందరికీ అప్పుడప్పుడు నా ఘన కార్యాలు వివరిస్తూ మైల్ పంపిస్తూ ఉంటాను వాళ్ళు చదివి భోరు మని ఏడ్చుకుని సంతోషిస్తారు కదా అనుకుని.

మొత్తానికి నా ఈ - మైలోపాఖ్యానంలో నేను కనిపెట్టినదేమనగా, నాకు రోజూ వచ్చే ఈ మైల్ ఖాతాలో యాభై శాతం ఐశ్వర్యా రాయ్ మరియు వయాగ్రా టైపూ, పది శాతం అవతలి వారికి పనీ పాటూ లేక, ఆఫీసునుంచి దొంగతనంగా పంపించే జోకులూ, వార్తలూ, ఇది విన్నావా అనే టైపూ, మరొక పది శాతం మన చేత మార్ట్గేజ్, లేదా మరొక రకంగా అప్పులు చేయించే ప్రయత్నాలూ, మిగిలినవి కాస్తో, కూస్తో ఆసక్తికరంగానో, ఉపయోగకరంగానో ఉండేవి. ఇక నేను పంపించే ఈమైల్స్ లో ఇతరులు చేస్తున్న మంచి తెలుగు పనులు అందరికీ తెలియ పరిచేవీ, కొన్ని నా శునకానందం టైపూ అంటే నా గూఢ శత్రువులు, అసూయాగ్రస్తులూ చదువుకుని భోరుమని ఏడ్చుకునేవీ, కొన్ని నేను చేస్తున్న "ఘన కార్యాలు" వివరిస్తూ, సొంత డబ్బా కొట్టుకునేవీ ఉంటాయి. అవును మరి. మన డబ్బా కొట్టడానికి పైవాళ్ళకేం పట్టింది, ఎవరి డబ్బాలు వారికే చాలా ఉన్నాయి కదా!

అన్నట్టు, ఈ-సదస్సుని ఈ-విధంగా, ఈ-సరదాగా నిర్వహించిన వారందరికీ నా ఈ-జేజేలు, ఈ-హగ్ లూ.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com

# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## మెఱుపులు: "వ్యవధి లేదు"

- వేమూరి వేంకట రామనాథం, న్యూయర్కు

మొన్న పార్కులో కలిసిన మిత్రు డొకరిని, "ఏమండీ మీరీ మధ్య రావటం లేదు. మన సభ్యులందఱు మీరు చక్కగా తెలియ జేయ గల ఉపన్యాసం కోసం ఎదురు చూస్తున్నారు" అనగానే నవ్వుతూ, ఆయన అన్నారు, "వ్యవధి లేకుండా ఉన్నదండీ."

మఱొకరిని "మీ పిల్లలను మన తెలుగు పాఠశాలకు తీసుకు రావటం లేదేమండీ" అనగానే "తీసుకు రావాలనే ఉంది గాని, బొత్తిగా టైం లేకుండా ఉందండీ" అని నవ్వుతూ సమాధానం చెప్పారు.

తెలుగువారి కొక ప్రత్యేక గ్రంధాలయం ఉండాలి అని బాగా పట్టు పట్టిన వారొకరు రెండుమూడు ఆదివారాల తర్వాత గ్రంధాలయ-ఉచితసేవకై రావటం తగ్గించారు. "ఏమండీ" అంటే, "పని ఒత్తిడిగా ఉందండీ. టైం దొఱకగానే వస్తాను, తప్పకుండా," అని జవాబు చెప్పారు. ఈ సంభాషణ జరుగుతూ ఉండగానే, ఆయన భార్య అన్నది, "వచ్చే రెండు ఆదివారాలు కుదరదు, మఱచిపోయినారేమో, పెద్ద సేల్సు ఉన్నాయి, పైగా మన మిత్రులు మనింటికి రాగలరేమో కనుక్కుంటాను."

సారస్వతంలోనో, సంగీతంలోనో, సంఘసేవలోనో అభిలాష గల వారి సంగతియే ఇది. ఒక పనికి దోహదం ఈయవలె నని, తానొక కళలోనో, రచనలోనో కొంత పరిశ్రమ చేయాలన్న కుతూహలం గల వారి విషయమే యిది.

ఈ "టైం లేదు" కు కారణాలను కొంత దీర్ఘం గా ఆలోచించాను, మనస్తత్వశాస్త్రం సహాయంతో. ఇది అనేక విధాలకు చెందినట్లు తోస్తుంది.

ఒకటి: తనకు నిజంగా ఇచ్ఛ లేనిదే, నలుగురి మెప్పుకోసం ఒక పనిని చేస్తా ననటం, అది చేయలేక మాటి మాటికి "టైం లేదు" అన్న సాకు చెపుతూ ఉండటం.

రెండు: ఇచ్ఛ ఉన్నది కాని, తగిన పునాది లేక ఆ వ్రాసేదో, పాడేదో ఎలా ఉంటుందో అన్న భీతి మనస్సును ఆవరించి యుండటం.

మూడు: ఇచ్ఛ ఉన్నది, కొంత శక్తి కూడ ఉన్నది, కాని లేనిది ధైర్యం. తన రచనకు ఎవరు ఎలా అనుకుంటారో, తనను గుఱించిన అభిప్రాయం విముఖంగా ఉంటుందేమో, నలుగురిలో తనలోని లోటు బైట పడుతుందేమో, నన్న పిరికితనం; తన మేకపోతు గాంభీర్యం అలాగే నిలబెట్టుకొంటే మంచిదేమో అనే ఊహ.

నాలుగు:"రేపు కాదులే, ఎల్లుండి రంగంలోకి దిగుతాను", అని అనుకుంటూ ఉండటం. ఈ వాయిదా వేసే అలవాటు రక్తనాళాలలో స్థిరంగా నిలబడుతుంది. ఇంగ్లీషులో ఒక సామెత ఉంది. "Procrastination is the thief of time."

ఐదు: ఉన్న కాలం సవ్యంగా కేటాయించుకొనే శక్తి గాని గట్టి కోరిక గాని లేక పోవటం. అర్థశాస్త్రానికి ఉన్న నిర్వచనాలలో ఒక ముఖ్యమయినది లార్డు రాబిన్సు ఇచ్చినది ఉంది: ఎక్కువ కోరికలు, తక్కువ సంపదలు, గూర్చినది అని. కాలం విషయం కూడ అలాంటిదే కావలసినది కాల నిర్వహణ, అనగా ఉన్న కాలంలో ఏది ఎంతగా ఎపుడు చేయాలో నిర్ణయించుకొన గలిగితే, చేతనైన పను లన్నిటికి తగిన వ్యవధి దొఱుకుతుంది.

ఈ సందర్భంలో నాకు వెనుకటి ఉదంతం ఒకటి గుర్తు వస్తున్నది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నేను పనిచేసిన అన్ని యేండ్లు "వీక్లీ సెమినార్ ఇన్ అప్లైడ్ ఇకనామిక్సు" ప్రతి సోమవారం నడిపేవాడిని. మొత్తం ఏడాది కార్యక్రమం ముందే ఏర్పఱచే వాడిని. వక్తలు (వ్యాసరచయితలు) కొందఱు యూనివర్సిటీ నుండి, కొందఱు వ్యాపార సంస్థలనుండి, కొందఱు ప్రభుత్వోద్యోగుల నుండి వచ్చేవారు. మంచి నిర్వాహకునిగా పేరందిన శ్రీత్యాయబ్జీని కలిసికొని వారిని ఆహ్వానించాను. నన్ను పూర్తిగా విని ఆయన నాలుగైదు నిముషాలు నిశ్శబ్దంగా ఉండటం చూసి, నేను - బహుశః తొందరపడియేమో - అన్నాను, " అయ్యా, మీకు వ్యవధి లేక పోతే, మీ ఉన్నత నిర్వాహకవర్గం నుండి ఎవరి పేరైనా సూచించండి." ఆయన పక్కున నవ్వి అన్నారు, "ఈ ఏడాది యంతలోను మీకొఱకు నేను గంటన్నర వినియోగించలేని వాడి నైతే, నే నెంత ఉత్తమ సంస్థా నిర్వాహకుడిని?" ఆయన అంగీకరించినాడు సరే, అందులో ఒక విశిష్టమైన సత్యం నినదించాడు: కాలం అన్నది మన వినియోగ చాకచక్యానికి లొంగుతుంది; ఇది లేకపోతే, కాలమే (టైమే) లేనట్లు అనిపిస్తుంది.

అయితే ఈ రోజులు వెనుకటి వంటివి కాదు - అమెరికాలో, అదే పనిగా పని చేయకపోతే, చేస్తూ ఆఫీసులో కూలబడి యుండకపోతే, ఉద్యోగం పోయే దుస్థితి యేర్పడ వచ్చును, అని కొందరు మిత్రుల నోట తఱచుగా వింటూ ఉంటాను. ఇది కొంతవఱకు నిజమే. ఇండియానుండి వచ్చిన తొలితరం నాటికి నేటికి అమెరికాలో ఉద్యోగ రంగంలో కొన్ని వ్యత్యాసా లున్నాయి. అమెరికన్లు అదే పనిగా ఆఫీసులో చతికిల పడక పోయినా, మన వారు అలా ఉండక పోతే, ఉద్యోగానికే కాదు, అసలు వీసాకే మోసం రావచ్చు నన్న భయం చాల మందిని పీకుతున్నది. పైగా,"కచటతప"ల దౌర్భాగ్యం కూడ ఉన్నది.

బహుశః ఇది కొంత వఱకు చేదు అయిన నిజం కావచ్చు. ఫలితం: మొదటి తరం వలసలలో పేరొందినవారు - సారస్వతంలో, సంగీతంలో, కళలలో, పత్రికా నిర్వహణలో - ఎందఱో ఉన్నారు, పేర్లు చెప్పటం సబబు కాదు గాని, ఇది నిజం. ఈ నాటి తరం వలసలలో శక్తి గాని అభిరుచి గాని తక్కువ కాదు గాని, అది విస్తృతి చెందటం

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years


లేదు, (ఈ వాక్యం తప్పు అయితే , నాకన్న సంతృప్తి గల వారు మఱొకరు ఉండరని వక్కాణిస్తున్నాను.)

ఈ వ్యాసం ముగింపులో ఒక ముఖ్యమైన అంశం ప్రస్తావిస్తాను. ప్రతి వ్యక్తి తన జీవనోపాధి కొఱకు ఏదో ఒక వృత్తిని అవలంబించి దాని ద్వారా ధనం ఆర్జించవలసి ఉంటుంది; ఇది నిజం (కేవలం ఆస్తి మీద ఆధారపడి బ్రదికే కొద్ది మందికి తప్ప)

కాని సాధ్య మయినంతవఱకు వృత్తితో పాటు ఏదో ఒక ప్రవృత్తిని కూడ సొంతం చేసికొని వృద్ధి చేసికోవటం వాంఛనీయం. ఇది సారస్వతాభిలాష కావచ్చు, గుడిలో కాని, గ్రంధాలయాలలో కాని స్వచ్ఛంద సేవ చేయటం కూడ ఉదాహరణలే. పెరటిలో పూలమొక్కలు పెంచటం, అందులో నేర్పు సంపాదించటం కూడ మఱొక ప్రశంసనీయ మైన ప్రవృత్తి. వీణ వాయిస్తూ తన చెవులకే కాక మనస్సుకు కూడ శమనం కూర్చుకొనటం, వినేవారికి ఆనందం కలిగించటం - ఇంకొక ప్రవృత్తి.

వృత్తితో పాటు ప్రవృత్తి యేదో ఒకటి పెంచుకొనటం, ఉపయోగకరము క్షేమకరము అయిన దృక్పధం. ఏలనంటే: వృత్తిలో ఒడుదుడుకులు, ఎత్తుపల్లాలు రావటం సహజం. వాటికి తట్టుకునే మనస్సును ఏర్పరచుకోవా లంటే, వృత్తితో పాటు ఏదో ప్రవృత్తిని కూడ పెంచుకుంటూ ఉండటం శ్రేయస్కరం. వృత్తిలో ఉన్న పడుచు కాలంలో కూడ ఇది నిజం.

ఇక విశ్రాంతు లైనప్పుడు దిన మెలా గడుస్తుంది? ఈ ప్రశ్న ఉడుకు యౌవనం దినాలలో మనసుకు తట్టదు. పైగా వృద్ధులు ఏదో ఒక పని చేస్తూ సంతోషించటం గమనించి, "ఎందుకు వీరికీ యావ" అన్న చిత్రమైన ఊహ కూడ కలుగుతుంది. వృత్తి నుండి విరమించుకొని యింటిలో కూర్చు న్నప్పుడు తెలుస్తుంది, తమ గంటలను నింపే ప్రవృత్తి యేదీ లేదే అని. ఊరకే భుక్తి కోసం తన కాలచక్రం తిరుగుతున్నదా అని పిస్తుంది. తరాలు విడివిడిగా ఉండడం సామాన్య మవుతున్న యీ రోజులలో - ముఖ్యంగా అమెరికాలో - ఏదో ప్రవృత్తి లేని విశ్రాంతుల స్థితిని గుఱించి నేను చెప్ప నక్కఱ లేదు. ఇక్కడకు వచ్చిన క్రిందటి తరంవారిలో చాల మంది వృత్తి సమయంలోనే ఏదో ప్రవృత్తిని కూడ అలవరచుకున్నారు. క్రమంగా ఈ వరుస కుంటుపడుతున్న ట్లున్నది.

"విశ్రాంతు లయినప్పుడు ఏదో ఒక ప్రవృత్తిని సొంతం చేసికొంటాము, ఇప్పటినుండి ఎందుకా వ్యాపకం" అని ప్రశ్న లేప వచ్చును. కాని అలాంటి ప్రశ్నకు లోనైన వారొక విషయం గమనించాలి. చక్కని ప్రవృత్తి, తనకు ఆనందం, దగ్గఱ వారికి సంతోషం, సంఘంలో కొంత గుర్తింపు, కల్గ చేసేది. తటాలున తన వశం చేసికొన చూడటం - అసాధ్యం కాక పోయినా - చాలామందికి గొంతెమ్మ కోరికలా పరిణమిస్తుంది. పైగా వయసు ముదిరిన పిదప ఏదో క్రొత్త విద్య లేక కళ వేర్చుకోనటం, అవలంబించటం అనుకున్నంత తేలిక కాదు. అసౌలభ్యం తనను నిరుత్సాహ పరచటమే కాక, క్రొత్త గా వేసే పిల్లి

## This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

### What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

### Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

### SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


అంగలు బహుజనామోదం, ప్రశంస పొంద లేవు. ఈ కారణంగా తన ప్రవృత్తి పైన తనకే నిరాదరణ కలుగ మొదలిడుతుంది. మళ్ళీ మొదటి గాడికి వస్తాడు: "టైం ఎలా గడుస్తుందా" అని, అన్నాళ్ళు "టైం లేదు" అనుకున్న వాడు.

వృత్తి జీవనానికి ఒక అంతం ఉంటుంది - విశ్రాంతులయే నిబంధనల కారణంగా ఒక్కొక్కప్పుడు అది యింకా హ్రస్వీకరించబడ వచ్చు, ఏ అస్వస్థతయో చుట్టుకు న్నప్పుడు తన మనసుకు కొంత ఊరట కలిగించే ప్రవృత్తిని - ప్రభుత్వ నిబంధనల వలలో చిక్కని మనస్థితిని - అలవరచుకొని యుండటం ఎంత ప్రయోజనకరమో ఆలోచించండి. పైగా తన యిచ్చ వచ్చిన ప్రవృత్తిలో ఒక ప్రత్యేక సౌభాగ్యం ఉంది. అది తన మనసుకు ఎలా సవ్యమని తోస్తే అలా రూపించుకొన వచ్చు. సారస్వతప్రక్రియలను ఉదాహరణగా తీసికొందాం. తన హృదయం ఎలా చిందుతే అలా ఆర్ద్రంగా వ్రాయ వచ్చు; దానికి ఉద్యోగపు కట్టుబాట్లు గాని చట్టం పరిమితులు గాని ఉండవు. ఇలాంటి స్వీయ బుద్ధితో శక్యమైన ప్రవర్తన లో మనకు వెంటనే తెలియని పరమార్ధ మొకటి ఉన్నది. క్రమంగా ఐహికప్రసక్తి, భౌతికవాంఛలు, ఉద్యోగరధ రమనం నీరసించి మనస్సు వీటి నన్నిటిని మించిన సాత్వికానందం వైపు మొగ్గుతుంది. అంతకన్న కావలసినదేముంది?

తుది మాట : ఏదో ప్రవృత్తి మార్గంలో అభిలాష కల్గ జేసుకుని, కొంత ఉత్తీర్ణత సంపాదించటం అనుకున్నంత సులభం కాదు. అయితే, మంచి యన్నది యేది తేలిక? తేలిక కాదే అని అది పెంచుకొనటం మానటమా?

"టైం లేదు" అనే వాడు క్రమంగా "టైం" ను సఫలంగా గడపటం అభ్యసించటం వాంఛనీయం. అడుగు నిలిపితే, హిమాలయ పర్వతశిఖరాల నెలా ఎక్కగలము?

ఈ వ్యాస సమాపనంలో ఒక ధ్యాత్మికమైన మలుపు ప్రవేశపెట్ట వలె ననిపించింది. "వ్యవధి లేదు" అన్నది వాస్తవ సూక్తియే. మానవుని జీవితపరిమాణం పరిమిత దీర్ఘమే గదా. "మహాభారత సంహితా రచనబంధురు"డైన నన్నయభట్టుకు కూడ తన అనువాదం సంపూర్ణంగా చేయగల "టైం" లేక పోయింది. ఉత్సాహం, సామర్ధ్యంగలవాడు పూర్తి చేయదలచిన పనులెన్నో! అవి సంపూర్తి చేయలే నన్న చింత కూడ అలాంటి వ్యక్తి పొందుతూనే ఉంటాడు, "అరెరే, వ్యవధి లేక పోతున్నదే" అని. ఒక సమకాలిక ఉదంతం మనవి చేస్తాను. నా మిత్రు డొకడు - పండితుడు, బహుగ్రంధకర్త, వైజ్ఞానిక విషయతార్కికుడు - ఎన్నో బరువైన గ్రంధాలు వ్రాశాడు - త్రాసుకు బరువైనవి కాదు. వ్రాయవలసిన దింకా యెంతో ఉన్నది, కాని "టైంలేదే" అని విచారిస్తూ, వచ్చే జన్మలో మిగిలిన రచనలను పూర్తి చేస్తా నన్నాడు. (వెంటనే, "వచ్చే జన్మలో మనుజునిగాను, తెలుగువానిగాను, పండితునిగాను, రూపొందుతానో లేదో" అని కూడ సమంజస సందేహం వెలిబుచ్చాడు.)

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS

**Travel Services**
Representative

# *Shanthi Travel, Inc,*

194 DIAMOND BRIDGE AVE., HAWTHORNE, NEW JERSEY 07506
973-423-4444
Fax: 973-423-4459

**Shanthitravel@yahoo.com**

SATYAM SRIKONDA, PRESIDENT

**Authorized Ticket Agent for All Major Airlines to India, Europe, Asia and anywhere worldwide.**

Full Service Cruise, Tours & Travel Service Office Part of American Express Travel Network of 1700 Travel Offices worldwide offering personalized attention

* Professional planning from beginning to end
- FEE-FREE AMERICAN EXPRESS TRAVELERS CHEQUES
- Comes with free passport and credit card replacement Assistance.

  Ask us about additional Benefits and special prices available for booking tours and cruises for American Expresss Cardholders.

  Experienced Travel Counselors to plan, assist and Help for Group Travel for Families,Reunions and Continuting Education Programs.

Hours: Monday-Friday – 10 AM – 5 PM
Saturday -- 10 AM – 12 Noon
FOR EMERGENCIES PLEASE CALL:
973-423-4444 ANY TIME.